మానేరు **జనత** ®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

15.09.2025 సోమవారం Monday | సంపుటి (Volume): 10 | సంచిక (Issue) : 149 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్




7

# పాక్ చిత్తు.. భారత్ భారీ విజయం

## కుల్దీప్, అక్షర్, బుమ్రా విజృంభణ

## 9వికెట్లకు 127 పరుగులు

## రాణించిన సూర్యకుమార్, అభిషేక్

ఆసియాకప్‌లో దాయాది పాకిస్థాన్‌పై భారత్ బెబ్బులిలా గర్జించింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన తొలి పోరులో పాక్‌ను చీల్చిచెండాడుతూ టీమ్ఇండియా విజయబావుటా ఎగురవేసింది. బాయ్‌కాట్ నిరసన మధ్య ఉద్విగ్నంగా సాగిన మ్యాచ్‌లో పాక్‌ను తమ స్పిన్ తంత్రంతో పడగొడుతూ స్వల్ప స్కోరుకే పరిమితం చేసింది. ఆపరేషన్ స్పిన్ త్రయం కుల్దీప్‌యాదవ్, అక్షర్‌పటేల్, వరుణ్ ధాటికి పాక్ చిగురుటాకులా వణికింది. బంతి ముట్టుకుంటే ఔట్ అన్న రీతిలో మన స్పిన్నర్లు పాక్‌పై ముప్పేటా దాడి చేశారు. స్వల్ప లక్ష్యఛేదనలో యంగ్‌డైనమిక్ అభిషేక్ వీరవిహారం చేయగా, సూర్యకుమార్, తిలక్‌వర్మ జట్టును గెలుపు తీరాలకు చేర్చారు. కనీసం కరచాలనం లేకుండానే పాక్‌పై భారత్ భారీ విజయాన్ని ఖాతాలో వేసుకుంది.

# ఉగ్రవాదులకు కాంగ్రెస్ మద్దతు

## మన ఆర్మీని తృణీకరించి పాక్ స్వరం వినిపించింది



- చొరబాటుదారులకు భూములిచ్చింది.
- ఆ ఓటు బ్యాంక్ రాజకీయాలు చేసింది.
- ఫలితంగా అసోం జనాభాలో అవాంఛనీయ మార్పులు
- దశాబ్దాలుగా జరిగిన పొరపాట్లను సరిచేస్తున్నాం
- నాపై, నా తల్లిపై విషం కోర్కారు
- నేను శివుడి భక్తుడిని.. గవళంలా మింగేస్తా
- రాష్ట్రాన్ని హెల్త్ హబ్గా మారుస్తాం
- అసోం పర్యటనలో ప్రధాని మోడీ

**తన దేవుళ్లని, వారి వద్దే తను రిమోట్ కంట్రోల్ ఉంటుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అసోంలోని రంగ్లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన మోడీ.. తనను, తన తల్లిని టార్గెట్ చేస్తూ వస్తున్న అభ్యంతరకర విము రలపై కూడా స్పందించారు.**

**జనతా న్యూస్, అసోం :** మోడీ మళ్లీ, ప్రజల ముందు ఏడుస్తున్నాడని కాంగ్రెస్ వ్యవస్థ మొత్తం నన్ను టార్గెట్ చేస్తుందని తెలుసు కానీ ప్రజ నా దేవుళ్ళు వాళ్లకు రాక నా కష్టాలు ఇంకెవరికి చెప్పు కుంటాను? ప్రజలే నా గురువులు, నాయ జమానులు, దేవుళ్లు, నా రిమోట్ కంట్రోల్ కూడా రాపై, తల్లిపై వారు విసం కన్నారు. నేను శివభక్తుడిని, ఈ అవమానా లను శివుడిలాగే గరళంలా మింగేస్తా అని వివరించాడు. అసోం పర్యటనలో ప్రధాని మోడీ 19 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. కాంగ్రెస్ పై విమర్శలు

మిగతా 4 లో



### నా బుర్ర విలువ రూ.200 కోట్లు

డబ్బుకు కొదవలేదు..
ఎవర్నీ మోసం చెయ్యాల్సిన అవసరం లేదు
ఈ20 పెట్రోలు
ఆరోపణలను ఖండించిన కేంద్రమంత్రి గడ్కరీ


.. వివరాలు 4లో



### జీఎస్టీ సంస్కరణలు దేశంలోని ప్రతి పౌరుడి విజయం

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

.. వివరాలు 4లో



### మైనర్ బాలికపై లైంగిక వేధింపులు

బెదిరించినగ్నంగా వీడియో తీసిన యువకుడు
పోలీసులను ఆశ్రయించిన బాలిక తల్లిదండ్రులు
ఎన్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు

.. వివరాలు 4లో

# నేపాల్లో మార్చి 5న ఎన్నికలు!

### కొత్త పార్లమెంటుకు అధికారాన్ని అప్పగించి తప్పుకుంటాం



- అధికారంపై నాకు మక్కువ లేదు.
- ఆందోళనలో మరణించినవారిని అమరులుగా ప్రకటిస్తాం
- ఆర్థిక సంక్షోభాన్ని చక్కదిద్దడానికే మా ప్రాధాన్యత
- నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీల కర్కి

# మహిళా సాధికారత నిరంతర ప్రక్రియ

- వారి భాగస్వామ్యం లేకుండా ఏ దేశమూ అభివృద్ధి చెందలేదు
- ఆడబిడ్డల స్వావలంబనతోనే వృద్ధి.. అన్ని రంగాల్లోనూ సముచిత స్థానం
- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఉద్ఘాటన.. తిరుపతిలో జాతీయ మహిళా సాధికార కమిటీల తొలి సదస్సు ప్రారంభం



4

# 200 రోజులు గడిచినా మృతదేహాలు ఏవీ?

- ఎస్ఎల్బీసీ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం
- బాధిత కుటుంబాలకు అందని పరిహారం
- చోటే భాష్న కాపాడుతున్న బడే భాయ్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఎస్ఎల్బీసీ సొరంగం కూలి ఎనిమిది మంది కార్మికులు చనిపోయి 200 రోజు లు దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఆరు మృతదేహాలను ఇప్పటికీ వెలి కితీయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ మండిపడ్డారు. బాధిత కుటుంబాలకు ఎలాంటి పరిహారం కూడా అందించలేదని ఆదివారం 'ఎక్స్' లో పేర్కొన్నారు.



03



# రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం

### హైదరాబాద్లో ఉప్పొంగిన నాలాలు

- ఆసిఫ్ నగర్ ఇద్దరు, ముషీరాబాద్లో ఒకరి గల్లంతు
- కిలోమీటర్ల మేర ట్రాఫిక్
- ములుగు, రంగారెడ్డి జిల్లాలోనూ జోరువాన
- మరో రెండ్రోజులపాటు వర్షాలు



# ఉపఎన్నికలో అందరూ కష్టపడండి

### జూబ్లీహిల్స్ గెలుపే జీహెచ్ఎంసీలో కాంగ్రెస్కు బలమైన పునాది

- పార్టీ బలం పెరిగింది. కష్టపడితే తిరుగులేని శక్తిగా మారుతాం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- పార్టీ సెంట్రిక్గా జరిగే ఎన్నికకు ఇదొక ప్రయోగశాల
- సర్వేఫలితాల ఆధారంగానే అభ్యర్థి ఎంపిక : సీఎం రేవంత్ రెడ్డి

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ కష్టప డాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మంత్రులు, పీసీసీ చీఫ్ తో ఆదివారం సాయంత్రం తన నివాసంలో జూబ్లీహిల్స్ బైపోల్పై ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే కేంద్రీకృతంగా ఉప ఎన్నికలో ప్రచారం చేయాలని పిలుపుని చ్చారు.

2

# ప్రైవేట్ కళాశాలల బంద్ వాయిదా

- విద్యా సంస్థల సమాఖ్య చర్చలు సఫలం
- సమ్మె విరమించిన యాజమాన్యాలు
- ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలపై చర్చ
- నేడు ప్రభుత్వ పరంగా చర్చించి నిర్ణయం తీసుకుంటామన్న డిప్యూటీ సీఎం భట్టి

02



# ఫీజు రియింబర్స్‌మెంట్‌పై సర్కార్ మొద్దు నిద్ర

- ఇప్పటికైనా బకాయిలు విడుదల చేయాల
- గ్రీన్ చానెల్లో నిధుల విడుదల నీటి మూటలేనా?
- సగానికి పైగా మూతపడ్డ కాలేజీలు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



02

# ప్రైవేట్ కళాశాలల బంద్ వాయిదా

**ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య చర్చలు సఫలం**

**సమ్మె విరమించిన యాజమాన్యాలు**

**ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలపై చర్చ**

**నేడు ప్రభుత్వ పరంగా చర్చించి నిర్ణయం తీసుకుంటామన్న డిప్యూటీ సీఎం భట్టి**



**హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపుల విషయంలో ప్రభుత్వం, ప్రయివే టు కాలేజీల యాజమాన్యాల మధ్య జరిగి న చర్చలు సఫలమయ్యాయి. ఆదివారం ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యా లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణా రావు, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్, ఉన్నత విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కార్యద ర్శులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడు తూ.. ప్రైవేట్ కళాశాలల సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకుందన్నారు. బకాయి ఉన్న ఫీజురీయింబర్స్ మెంట్స్పై నేడు ప్రభుత్వ పరంగా ఓ నిర్ణయం తీసు కుంటామని ప్రకటించారు. అప్పటి వరకు సమ్మె విరమించాలని కళాశాలల యాజ మాన్యాలను కోరారు. దీంతో సమ్మె విరమి స్తున్నట్టు యాజమాన్యాలు ప్రకటించాయి. ఏం జరిగిందంటే... ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య (ఫెడరేషన్ యాజమాన్యాలతో చర్చలు జరుపుతున్న డిప్యూటీ సీఎం భట్టిలతో సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నది.

**మూడేళ్ల బకాయిలు**

ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్స్టిట్యూషన్స్ – ఫతి) కళాశా లల బంద్కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం రూ.8 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని కొన్ని నెలలుగా కోరుతున్నా పట్టించుకో వడం లేదని ఫతి పేర్కొంది. దీంతో ఈ నెల 15 నుంచి నిరవధిక బంద్కు పిలుపు సిచ్చింది. ఈ నెల 21లోపు టోకెన్ జారీ చేసిన రూ.1200 కోట్లు చెల్లించాలని, లేకపోతే 23 నుంచి 25 తేదీల్లో విద్యార్థు ఇంజినీరింగ్, ఫార్మా వంటి వృత్తి విద్యా కళాశాలలు మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్మెంట్ నిధుల కోసం ఎదురు చూస్తున్నాయి. బకాయిల చెల్లింపు విషయంలో విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపి వేయడం వంటి సమస్యలు సైతం గతంలో తలెత్తాయి.

# ఫీజు రియింబర్స్మెంట్పై సర్కార్ మొద్దు నిద్ర

**ఇప్పటికైనా బకాయిలు విడుదల చేయాల**

**గ్రీన్ చానెల్లో నిధుల విడుదల నీటి మూటలేనా?**

**సగానికి పైగా మూతపడ్డ కాలేజీలు**

**మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**



**హైదరాబాద్ :** ఫీజు రియింబర్స్మెంట్పై రేవంత్ సర్కార్ మొద్దు నిద్ర సిగ్గుచేటని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు 'ఎక్స్'లో విమర్శించారు. రెండేళ్లుగా రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలు మొత్తు కుంటున్నా రేవంత్ సర్కారు స్పందించడం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫారసీ, బీఈడీ, ఎంబీఏ వె ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని పేర్కొన్నారు. సెమిస్టర్ పరీక్షలు కూడా వాయిదా. వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగానూ ఉన్న సీఎం ఏం చేస్తున్నారని నిలదీశారు. సోమవారం నుంచి నిరసనలు, నిరాహార దీక్షలు, నిరవధిక బంద్లు చేయనున్నట్లు ప్రకటించినప్పు టికీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. అల్లరి చేయొద్దు' అని ఆర్థిక మంత్రి సుద్దులు చెప్పినం త మాత్రాన యాజమాన్యాలు, విద్యార్థుల గోడు తీరదని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పడానికి లేని డబ్బులు సీఎం కమీషన్ల ప్రాజెక్టు లకు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు డీఏలు ఇవ్వమంటే 'నన్ను కోసుకొని తిన్నా పైసలు లేవు' అని చెప్పిన సీఎం రూ.లక్షల కోట్ల టెండర్లు ఎలా పిలుస్తున్నారని హరీష్ రావు నిలదీశారు. ఫ్యూచర్ సిటీకి 20వేల కోట్ల టెండర్లు, ఫ్యూచర్ సిటీలో ఆరు లైన్ల రోడ్డు కోసం 5 వేల కోట్ల టెండర్లు, హెచ్ఎండీఏలో 10,000 కోట్ల టెండర్లు, ఆర్అండ్ బీలో 16 వేల కోట్ల టెండర్లు, గురుకు లాలను గాలికి వదిలి, 25 వేల కోట్లతో ఇంటిగ్రే టెడ్ స్కూళ్లకు టెండర్లు, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ 4,400 కోట్ల టెండర్లు, మూసీ సుందరీకరణకు లక్ష యాభై వేల కోట్ల టెండర్లకు ఎక్కడి నుంచి డబ్బులు వస్తున్నాయని ప్రశ్నించారు. కమీషన్లు దండుకునేందుకు రెండున్నర లక్షల కోట్లకు టెండర్లు పిలుస్తున్న రేవంత్ రెడ్డి.. విద్యార్థుల చదువుపై ఎందుకు శ్రద్ధ పెట్టడం లేదని అగ్రహం వక్తం చేశారు. ఏ ఏడాదికి ఏడాది క్లియర్ చేస్తామని అసెంబ్లీ వేదికగా చెప్పిన ప్రభుత్వం సిగ్గులేకుండా మాట తప్పిందని విమర్శించారు. గ్రీన్ చానెల్లో నిధుల విడుదల అన్న మాటలు నీటి మూటలే నా? అని నిలదీశారు. అతి తక్కువ కాలంలో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన విద్యా శాఖ మంత్రి, సీఎంగా చరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఫీజు రీయింబ ర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయా అని డిమాండ్ చేశారు. లేదంటే విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి డీఆర్ఎస్: మరో పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# ఉపఎన్నికలో అందరూ కష్టపడండి

**జూబ్లీహిల్స్ గెలుపే జీహెచ్ఎంసీలో కాంగ్రెస్కు బలమైన పునాది**

**పార్టీ బలం పెరిగింది. కష్టపడితే తిరుగులేని శక్తిగా మారుతాం**

**అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**పార్టీ సెంట్రిక్గా జరిగే ఎన్నికకు ఇదొక ప్రయోగశాల**

**సర్వేఫలితాల ఆధారంగానే అభ్యర్థి ఎంపిక : సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ కష్టప డాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మంత్రులు, పీసీసీ చీఫ్ తో ఆదివారం సాయంత్రం తన నివాసంలో జూబ్లీహిల్స్ బైపోల్పై ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే కేంద్రీకృతంగా ఉప ఎన్నికలో ప్రచారం చేయాలని పిలుపుని చ్చారు. సమావేశాలు నిర్వహించాలని, పార్టీని బూత్ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. జూబ్లీహిల్ఎన్నికలో గెలిస్తే జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పునాది వేసినట్టు అవుతుందన్నారు. పార్టీ.. గతం కన్నా బలోపేతమైందని, ఇందుకు సంబంధించిన నివేదికలు తన వద్ద ఉన్నాయన్నారు. ఇంకొంచెం కష్టపడి పనిచేస్తే జీహెచ్ఎంసీలో కాంగ్రెస్ తిరు గులేని శక్తిగా మారుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ వైపు మళ్లార ని, జూబ్లీహిల్స్ గెలుపుతో దీనిని రుజువు చేయాలని సూచించారు.

**పార్టీ సెంట్రిక్గా గా ప్రచారం**

ఈ ఎన్నికలో ప్రభుత్వ సంక్షేమ , అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయాలని సీఎం సూచించారు. పోలింగ్ బూత్ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల న్నారు. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరి స్తుందన్న భరోసా ప్రజలకు కల్పించాలని తెలిపారు. అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుందని, దీనిపై ఎక్కడా చర్చించవద్దని సూచించారు. పార్టీ కేంద్రీకృతంగా ప్రచారం జరగాలని, అభ్యర్థిపై కాదని స్పష్టం చేశారు.

**సర్వేల ఫలితాల ఆధారంగానే అభ్యర్థి ఎంపిక**

కాంగ్రెస్పార్టీ అభ్యర్థి ఎంపికపై సర్వేలు జరుగుతున్నా యని సీఎం తెలిపారు. ఏఐసీసీ సైతం సర్వేలు నిర్వహిస్తున్న దని, వాటి ఫలితాల ఆధారంగా ఎంపిక ఉ ంటుందని వివ రించారు. ఈ విషయంలో ఎవరూ ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేశారు. పార్టీ సెంట్రిక్గా జరిగే ఎన్నికలకు ఈ ఉపఎన్నిక ఒక ప్రయోగశాలగా ఉ ంటుందన్నారు. నియోజ కవర్గంలో సమస్యలు ఉంటే తన దృష్టికి లేదా మంత్రుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాటిని పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు. ఇన్చార్జి బాధ్యతల్లో ఉన్న ప్రతీ ఒక్కరూ వారికి అప్పగించిన ప్రాంతాల్లో విస్తృతంగా పర్య టించాలన్నారు. వారి పనితీరుపైనా సమీక్షిస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంత ఎన్నికకు, పట్టణ ప్రాంత ఎన్నికకు చాలా తేడా ఉ ంటుందని వివరించారు. మల్కాజిగిరి లోక్సభకు పోటీ చేసినప్పుడు ఎదురైన అనుభవాలను సీఎం ఉ దహరించినట్టు తెలిసింది. ఈ సమీక్షలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్రావు, వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహా దారు మే సరేందర్రెడ్డి. ఏఐసీసీ పరిశీలకుడు విశ్వనాథన్ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మేయర్వ్జయలక్ష్మి ఎంపీ అనిల్కుమార్యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**సానుభూతితో బీఆర్ఎస్..**

సానుభూతితో గెలవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తు న్నదని సీఎం తెలిపారు. జీహెచ్ఎంసీ అభివృద్ధిని బీఆర్ఎస్ పట్టిం చుకోలేదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాం లోనే అభివృద్ధి జరిగిం దని, తిరిగి ఇప్పుడూ తమ హ యాంలోనే అభివృద్ధి జరుగుతున్నదని తెలిపారు. పాజిటివ్ ఓటింగ్కోసం ప్రచారం చేయాలన్నారు. బీఆర్ఎస్ వాళ్లకు చెప్పుకోవడానికి ఏమీ లేదని, అందుకే సానుభూతి కోసం చూస్తున్నారని తెలిపారు. దీనికి దీటుగా అభివృద్ధి, సంక్షేమ పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

## అలయ్ బలయ్కు రండి

**సీఎం రేవంత్కు దత్తాత్రేయ ఆహ్వానం**

హైదరాబాద్/రాంనగర్: ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. దసరా పండుగను పురస్కరించుకుని వైష్ణవ్ బండారు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబరు 3న హైదరాబాద్లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించే 'అలయ్–బలయ్' కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ సీఎంకు ఆహ్వానపత్రికను అందజేశారు.

ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన సీఎం

రాష్ట్రంలోని ఇంజనీర్లు, ఇంజనీరింగ్ విద్యార్థులు, సాంకేతిక నిపుణులు అంతా మోక్షగుండం విశ్వేశ్వరయ్యను స్ఫూర్తిగా తీసుకుని, రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని సీఎం రేవంత్రెడ్డి పిలుపునిచ్చారు. తమ మేథోశక్తితో మానవ మనుగడకు ఎన్నో ఫలాలను అందించిన ఘనత ఇంజనీర్లదేనని అన్నారు. దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న ఇంజనీర్లందరికీ సోమవారం ఇంజనీర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# విమోచన వర్చువల్ మ్యూజియం అద్భుతం

**ప్రజాపోరాటాలను కళ్లకు కట్టారు: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**మజ్లిస్ అంటే బీఆర్ఎస్, కాంగ్రెసుకు భయం: కిషన్ రెడ్డి**



**సికింద్రాబాద్ :** నిజాం పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, నాడు జరిగిన ప్రజాపోరాటాలను కళ్లకు కట్టినట్టు చూపించేలా ఏర్పాటు చేసిన వర్చువల్ మ్యూజియం అద్భుతమని గవర్నర్ జిష్ణుదేవ్వర్మ అన్నారు. తన సొంత రాష్ట్రమైన త్రిపుర చరిత్రను కూడా ఈ విధంగా ప్రదర్శించాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి సూచన చేస్తానని తెలిపారు. సెప్టెంబరు 17న నిర్వహించనున్న హైదరాబాద్ విమోచన దినోత్సవంలో భాగంగా పరేడ్ గ్రౌండ్లో ఫొటో ఎగ్జిబిషన్, వర్చువల్ మ్యూజియంను ఏర్పాటు చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్తో కలిసి ఆదివారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ ప్రదర్శనలను ప్రారంభించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహించేలా చొరవ తీసుకున్న కేంద్ర మంత్రి జి.కిషన్రెడ్డి అభినందనీయులని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ మజ్లిస్ పార్టీకి భయపడి బీఆర్ఎస్, కాంగ్రెస్ విమోచన దినోత్సవాన్ని నిర్వహించలేదని ఆరోపించారు. తాను కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిగా ఉ న్నప్పుడు విమోచన వేడుకల ఆవశ్యకతను ప్రధానికి వివరించానని తెలిపారు. ఈనెల 17న రాష్ట్రంలోని ప్రజలంతా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి విమోచన వేడుకలను ఘనంగా జరపాలనిపిలుపునిచ్చారు. ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, మల్క కొమరయ్య, అంజిరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్రావు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం

**హైదరాబాద్లో ఉప్పొంగిన నాలాలు**

**ఆసిఫ్ నగర్ ఇద్దరు, ముషీరాబాద్లో ఒకరి గల్లంతు**

**కిలోమీటర్ల మేర ట్రాఫిక్**

**ములుగు, రంగారెడ్డి జిల్లాలోనూ జోరువాన**

**మరో రెండ్రోజులపాటు వర్షాలు**



రాష్ట్రంలో మరోసారి కుండపోత వర్షం కురిసింది. ఆదివారం సాయంత్రం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. వరద ముంచెత్తడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆసిఫ్ నగర్ లోని అఫ్జల్ సాగర్లో అర్జున్, రాము అనే మామాఅల్లుళ్లు.. ముషీరాబాద్లో వినోభానగర్ లోని అనే సమాన్నా అనే యువకుడు గల్లంతయ్యాడు. వీరి ఆచూకీ కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇక ములుగు, రంగారెడ్డి జిల్లాల్లోనూ 13సెం.మీ వర్షపాతం నమోదైంది. మరో రెండ్రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు సమాచారం. నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలోని పలు జి ల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ములుగు, రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో 13 సెం. మీ వర్షం కురిసింది. భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మహబూబా బాద్ జిల్లాల్లోనూ వానలు పడ్డాయి. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. భారీ వర్షాలకు లో తట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. నగరంలో గంట కుపైగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. దీంతో పలు ప్రాంతాల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. రోడ్లపై భారీగా వర్షపు నీరు చేరింది. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌ లిలో షాపింగ్ మాల్స్ ఉండడంతో ఫ్యామిలీతో కలిసి బయటకు వచ్చిన వారు వర్షంలో ఇరుక్కుపోయి ఇబ్బందులు ఎదు ర్కొన్నారు. కాగా నగరంలో రాబోయే 48 గంటల్లో వాతా వరణం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని, సా యంత్రం లేదా రాత్రి వేళల్లో తేలికపాటి నుంచి మోసరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని వాలావరణ శాఖ తెలి పింది. వర్షంలో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో వర్షాలు భారీగా

ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్ని గరిష్ఠ తలు 30 నుంచి 31 డిగ్రీల సెల్సియస్. కనిష్ట ఉష్ణోగ్రతలు 22 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 15 సెప్టెంబర్ 2025


# 200 రోజులు గడిచినా మృతదేహాలు ఏవీ?

**ఎస్ఎల్బీసీ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం**

**బాధిత కుటుంబాలకు అందని పరిహారం**

**చోటే భాయ్‌ను కాపాడుతున్న బడే భాయ్**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**




**హైదరాబాద్ :** ఎస్ఎల్బీసీ సొరంగం కూలి ఎనిమిది మంది కార్మికులు చనిపోయి 200 రోజు లు దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఆరు మృతదేహాలను ఇప్పటికీ వెలి కితీయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. బాధిత కుటుంబాలకు ఎలాంటి పరిహారం కూడా అందించలేదని ఆదివారం 'ఎక్స్' లో పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరి స్తున్న తీరుపైనా ఆయన విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో చిన్నపాటి సమస్యలకే జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారి టీ బృందాన్ని పంపించి హంగామా సృష్టించిన కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం, ఎస్ఎల్బీసీ ఘటనపై దర్యాప్తు చేయడానికి ఎందుకు ఒక్క బృందాన్నీ పంపలేదని, ఒక్క ప్రశ్న కూడా ఎందుకు లేవనెత్తలేదని ప్రశ్నిం చారు. బీజేపీ బడే భాయ్ ఎందుకు తెలంగాణలో కాంగ్రెస్ చోటే భాయ్ ని కాపాడుతున్నారని నిలదీ చారు. అది ఎలాంటి అపవిత్ర బంధం? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మళీ అధి కారంలోకి వచ్చిన రోజున, ఆ ఆరు కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఆరుగురి ప్రాణాలను బలిగొన్న వారికి శిక్ష పడేలా చేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ విధ్వంసం చేసిన ప్రతి దానితోపాటు ఎస్ఎల్బీసీ సొరంగం కూలిపోవడానికి గల కారణాలకు తాము సమాధానాలు రాబడతామని హామీ ఇచ్చారు.

**కర్ర శ్రీహరి మృతిపై సంతాపం**

నాలుగు దశాబ్దాలపాటు సర్పం చ్, పాక్స్ చైర్మన్, ఎంపీపీ, జెడ్పీటీ సీగా ఎన్నో పదవుల్లో ప్రజాసేవ చేస్తూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజ కీయాల్లో తనదైన ముద్రవేసిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి మరణంపై కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొ న్నా రు. నిజాయితీ, అంకితభావం, నిస్వార్థ సేవలతో ప్రజల గుండెల్లో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించు కున్న నాయకుడిగా కర్ర శ్రీహరి ఎప్పటికీ నిలిచిపోతారని ఆయన అభి ప్రాయపడ్డారు. హుస్నాబాద్ నియోజకవర్గానికి ఆయన మృతి తీరని లోటని తెలిపారు. కర్ర శ్రీహతి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## మైనర్ బాలికపై లైంగిక వేధింపులు

కరీంనగర్ : రాజన్న సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంటలో లైంగిక వేధింపులతో మైనర్ బాలిక ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మరువక ముందే ఇదే ఇల్లంతకుంట మండలం పొత్తూరులో మరో దళిత మైనర్ బాలిక పై ఓ యువకుడు లైంగిక వేధింపులకు పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుంటి శివ (20).. ఆ దళిత బాలిక ఇంట్లోకి ఎవరూ లేని సమయంలో చొరబడ్డాడు. తరువాత ఆమె చేత బలవంతంగా దుస్తులు విప్పించి, వీడియో చిత్రీకరించాడు. ఈ వీడియోను అడ్డం పెట్టుకుని, గత రెండేళ్లుగా బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు. ఇటీవల బాలిక ఎదురు తిరగడంతో ఆ యువకుడు వీడి యోలను తన స్నేహితులకు వాట్సాప్ ద్వారా పంపించాడు. దీంతో విషయం బాధితురాలి తల్లిదండ్రులకు చేరింది. గ్రామస్తుల సహకారంతో వారు ఇల్లంతకుంట పోలీసులను ఆశ్రయించి, లైంగిక వేధింపులకు పాల్పడిన గుంటి శివపై ఫిర్యాదు చేశారు. గతంలో నిందితుడు పోలీసులకు గంజాయి కేసులో దొరకగా నాడు అతని ఫోన్ లోని న్యూడ్ వీడియో లను పరిశీలించినా, ఓ ప్రజా ప్రతినిధి సూచనతో అతనిపై గంజాయి కేసు మాత్రమే నమోదు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా శివపై నమోదైన కేసును రాజన్న సిరిసిల్ల జిల్లా డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

## యోగా ఆశ్రమ నిర్వాహకుడిపై హనీట్రాప్

**మహిళతో సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలు చూపించి బ్లాక్‌మెయిల్**

**50 లక్షలు ఇచ్చిన బాధితుడు**

**మరింత డిమాండ్ చేసిన ముఠా**

**ఐదుగురు నిందితుల అరెస్టు**



**చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 14 :** యోగా ఆశ్రమ నిర్వాహకుడిని ఓ ముఠా హనీట్రాప్‌లో పడేసి భారీగా డబ్బు వసూలు చేసింది. బాధితుడు, గోల్కొండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల వ్యవసాయ మారెట్ కమిటీ మాజీ చైర్మ న్ మిట్ట వెంకట రంగారెడ్డి 'సీక్రెట్ ఆఫ్ నేచర్స్' పేరిట యోగా కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. వెంకటరంగారెడ్డి వద్ద అధికంగా డబ్బు ఉన్నదని, ఎలాగైనా కొల్లగొట్టాలని ఇద్దరు మహిళలతో కలిసి అమర్ అనే వ్యక్తి ట్రాప్ చేసేందుకు ప్లాన్ వేశాడు. ఆగస్టు 6న ఉదయం హైదరాబాద్ నుంచి అమర్, మంజుల, రజిని యోగా కేంద్రానికి వచ్చారు. ఇద్దరు మహిళలకు ఆరోగ్యం బాగాలేదని వారిని అమర్ యోగా ఆశ్రమంలో చేర్పించాడు. తర్వాత వారు వెంకటరంగారెడ్డితో సన్నిహితంగా ఉన్నారు. రజిని వంట చేసి పెడుతూ దగ్గరైంది. రజినితో సన్నిహితంగా ఉన్నప్పుడు తెలియకుండా మత్తు పదార్థం కలిపిన జ్యూస్ ఇవ్వడంతో వెంకటరంగారెడ్డి మత్తులోకి వెళ్లేవాడు. దీంతో రజిని ఆయనతో దగ్గరగా ఉన్నట్టు ఫొటోలు, వీడియోలను స్పై కెమెరాతో తీసి వాటిని ముఠా సభ్యుడు అమర్‌కు పం పించేది. వాటిని వెంకటరంగారెడ్డికి చూ పించి డబ్బులు ఇవ్వాలని అమర్ బ్లాక్ మెయిల్ చేశాడు. డబ్బులు ఇవ్వకపోతే వాటిని సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసి పరువు తీస్తానని బెదిరించాడు. దీం తో బాధితుడు రూ.50 లక్షలు వారికి ఇచ్చి చేవెళ్లకు వచ్చాడు. మరిన్ని డబ్బులు కావాలంటూ అమర్ ఫోన్లు చేస్తూ వేధించడంతో వెంకటరంగారెడ్డి ఈ నెల 4న హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ఆనంద్‌ను కలిసి జరిగింది చెప్పాడు. పోలీసు లు ముఠా సభ్యులను పట్టుకునేందుకు పక్కాగా ప్లాన్ వేసి ఈ నెల 13న హైదరాబాద్‌లోని తారామతి బారామతి హోటల్‌కు రప్పించారు. అక్కడే మఫ్టీలో ఉన్న గోల్కొండ పోలీసులు ముఠా సభ్యులైన అమర్, మౌలాలి, రాజేశ్, మంజుల, రజినిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## బాలల సంక్షేమంలో హోంశాఖ కీలకం

**లింగభేదాలు లేకుండా వ్యవస్థలు సమగ్రంగా పనిచేయాలి**

**ఏ బిడ్డనైనా.. తమ సొంతబిడ్డలా భావిస్తేనేబాల్యం భద్రంగా ఉంటుంది : హైకోర్టు సీజే**

**బాలల చట్టాలు అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదే : జస్టిస్ మౌసమి భట్టాచార్య**



**హైదరాబాద్, సెప్టెంబర్ 14 :** బాలల సంక్షేమంలో హోంశాఖ కీలకపాత్ర పోషించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ సూచించారు. సంక్షేమ శాఖతోపాటు హోంశాఖ కూడా సమన్వయంతో పని చేస్తే బాలల హక్కులను కాపాడొచ్చని పేర్కొన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని జ్యుడీషియల్ అకాడమీలో జువైనల్ జస్టిస్ కమిటీ ఆధ్వర్యంలో స్టేట్ స్టేక్ హోల్డర్స్ యాన్యువల్ కన్సల్టెంట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 'సేఫ్ గార్డింగ్ ది గర్ల్‌చైల్డ్.. టువర్డ్స్ ఏ సేఫర్ అండ్ ఎనేబిలింగ్ ఎన్విరాన్‌మెంట్ ఫర్ హర్ ఇన్ ఇండియా' అనే అంశంపై జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్ మాట్లాడుతూ.. పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల విభాగాలు, వార్డు స్థాయి అధికారులు, అంగన్‌వాడీలు, ఆయాలు చిత్తశుద్ధితో పనిచేస్తే బాలల సంరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. క్షేత్రస్థాయిలో పర్యటించి బాలల సంరక్షణకు అన్ని విభాగాలు సమన్వయంతో కృషిచేయాలని పిలుపునిచ్చారు.

పిల్లలు చదువుకొనేందుకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, మానవ వనరులను అందుబాటులో ఉంచాలని, తల్లిదండ్రులు, సమాజం పిల్లల బాధ్యత తీసుకోవాలని సూ చించారు. ప్రతి ఒక్కరూ లింగ భేదం లేకుండా బాలల అభ్యున్నతికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఏ బిడ్డనైనా.. తమ సొంత బిడ్డలా అక్కున చేర్చుకున్ననాడే బాల్యం మరింత భద్రంగా ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా తాను జార౦ండ్‌లో కొవిడ్ సమయంలో బాలల సంరక్షణ కోసం చేపట్టిన పలు కార్యక్రమాలను వివరించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మౌసమి భట్టాచార్య మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో బాలల చట్టాలు అమలుచేయాల్సిన బాధ్యత అధికారులదేనని చెప్పారు. వెట్టిచాకిరీ నుంచి పిల్లలను తప్పించడంలో అన్ని విభాగాలు కీలకంగా పనిచేయాలని సూచించారు. ఎంతోమంది బాలికలకు సరైన గైడెన్స్ లేక ఎన్నో వేధింపులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

**బాలల ఆత్మహత్యలు పెరిగాయి**

యునిసెఫ్ నివేదిక ప్రకారం.. దేశవ్యాప్తంగా బాలల ఆత్మహత్యలు నాలుగు రెట్లు పెరిగాయని యునిసెఫ్ ఏపీ, తెలంగాణ, కర్ణాటక ఫీల్డ్ ఆఫీసర్ డాక్టర్ జెలాలేమ్ బిర్హాను తఫెస్సే ఆందోళన వ్యక్తంచేశారు. వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులే అధికంగా ఉన్నారని తెలిపారు. దేశంలో మళ్లీ బాల్యవివాహాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. తెలంగాణలో జువైనల్ చట్టాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం షీటీమ్స్, భరోసా సెంటర్లు, యాంటీ ట్రాఫికింగ్ యూనిట్లు ఏర్పాటుచేసిందని, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ ద్వారా బాలల వెట్టిచాకిరీని అరికడుతున్నామని వివరించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు, పలువురు ఉన్నతాధికారులు ప్రసంగించారు.

## హిందీ భాషనే కాదు.. భావోద్వేగం

**సంస్కృతి, సంప్రదాయం, చైతన్యానికి ఆత్మ**

**'జాతీయ హిందీ దివస్'లో కేంద్రమంత్రి బండి సంజయ్**



దేశంలో హిందీ కేవలం ఒక భాష మాత్రమే కాదని కోట్లాది భార తీయుల భావోద్వేగాలు, సంస్కృతికి ప్రతిరూపమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అభివర్ణించారు. జాతీయ హిందీ దివస్ ను పురస్క రించుకుని ఆదివారం గుజరాత్ లోని అహ్మదాబాద్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజర య్యారు. భాష కేవలం వ్యక్తీకరణ సాధనం మాత్రమే కాదని సంస్కృతి, సంప్రదాయం, జాతీయ చైతన్యానికి ఆత్మ అన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ ఆత్మనిర్భరత వైపు, విశ్వ గురువుగా మారే దిశగా వేగంగా ముందుకు సాగుతున్నదన్నారు. కేం ద్ర హోంమంత్రి అమిత్ షా మార్గద ర్శకత్వంలో హిందీ, భారతీయ భాషలను సాంకేతికత, పరిపాల స్థలో విరివిగా ప్రాచుర్యం పొందేలా చేస్తున్నారని తెలిపారు. మన మాతృభాష శాస్త్రీయ పరిశోధన భాషగా, పరిశ్రమ వ్యాపార భాషగా, డిజిటల్ సంభాషణ భాషగా, అంత ర్జాతీయ దౌత్య భాషగా మారేలా చూడాల్సిన అవసరం ఉందన్నారు. భారత యువ శాస్త్రవేత్తలు హిందీ. భారతీయ భాషల్లోనే పరిశోధనలు చేయాలి. వ్యాపారవేత్తలు తమ వ్యాపార మోడళ్లను ఈ భాషల్లోనే సృష్టించాలన్నారు. అప్పుడు మాత్రమే ఆత్మనిర్భర్ భారత్ స్వప్నం సాకారం అవుతుందన్నారు. అంతిమంగా హిందీతో పాటు అన్ని భారతీయ భాషలకు సమాన గౌరవం, అవకాశాలు లభిస్తేనే భారత ఏకత్వం మరింత బలపడు తుందని వెల్లడించారు.

## సెప్టెంబరు 17ను విలీన దినోత్సవంగా జరపాలి

**సీఎం రేవంత్‌కు కూనంనేని లేఖ**



**హైదరాబాద్, సెప్టెంబరు 14 :** రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17ను 'తెలంగాణ విలీన దినోత్సవం'గా నిర్వహించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది దీనిని తెలంగాణ ప్రజా పరిపాలన దినోత్సవంగా నిర్వహించారని, కానీ అది చారిత్రక పోరాట స్ఫూర్తిని సరిగా ప్రతిబింబించలేదని కూనంనేని ఆ లేఖలో పేర్కొన్నారు. అంతేకాకుండా, తెలంగాణ స్వాతంత్ర్య, రైతాంగ సాయుధ పోరాటాల చరిత్రను రాష్ట్ర, జాతీయ పాఠ్యాంశాలలో చేర్చాలని ఆయన కోరారు.

## వివాహ గమ్యస్థానంగా తెలంగాణ



**హైదరాబాద్, సెప్టెంబరు 14 :** పెళ్లి వేడుకలను జరిపించేందుకు తెలంగాణ ప్రముఖ 'వివాహ గమ్యస్థానం'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైదరాబాద్‌లోని అక్షయ కన్వెన్షన్ సెంటర్‌లో తెలంగాణ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ(టీసీఈఐ) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన నాలుగో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.దేశంలో పెళ్లిళ్ల పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రపంచం మొత్తం భారత్‌ను వెడ్డింగ్ డెస్టినేషన్‌గా చూస్తోందని, అలాంటి సమయంలో రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో వివాహ వేడుకల హబ్ నిలపాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు.

## బీసీ బిల్లు సాధన కోసం బీసీ బతుకమ్మ

**24న ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహణ: జాజుల శ్రీనివాసగౌడ్**



**హైదరాబాద్ సెప్టెంబరు 14 :** బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని, మహిళా రిజర్వేషన్ల బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలనే డిమాండ్లతో ఈనెల 24న ట్యాంక్ బండ్ వద్ద 'బీసీ బతకమ్మ' నిర్వహించనున్నట్లు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీసీ భవన్‌లో జరిగిన బీసీ మహిళా సంఘం విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ వేడుకలను ఈ సంవత్సరం బీసీ బతుకమ్మగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్‌కోటా కల్పించాలని, ప్రధాని మోదీ మనసు కరిగి తమ ఆకాంక్షలు నెరవేర్చాలని బీసీ బతుకమ్మను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమంలో వేలాదిమంది మహిళలు పాల్గొనాలని కోరారు. కాగా, అధికార సాధన కోసం బీసీలలో రాజకీయ చైతన్యాన్ని పెంచడానికి పాటనే ఆయుధంగా చేసుకోవాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీ కవులు, కళాకారులు, రచయితలు బీసీ భావజాల ఉద్యమాన్ని పల్లె పల్లెకు విస్తరించాలని కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన బీసీ కల్చరల్ ఫోరం రాష్ట్ర కమిటీ సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు.

# నేపాల్లో మార్చి 5న ఎన్నికలు!

**కొత్త పార్లమెంటుకు అధికారాన్ని అప్పగించి తప్పుకుంటాం**

**అధికారంపై నాకు మక్కువ లేదు.**

**ఆందోళనలో మరణించినవారిని అమరులుగా ప్రకటిస్తాం**

**ఆర్థిక సంక్షోభాన్ని చక్కదిద్దడానికే మా ప్రాధాన్యత**

**నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీల**



నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీల కర్కి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను అరు నెలలకు మించి ఈ పదవిలో ఉ ండబోనని స్పష్టం చేశారు. 'ఈ పదవి కావాలని నేను ఆరాటపడలేదు. వీధిలోకి వచ్చిన యువత నా పేరును సూచించడంతో అనివార్యంగా అంగీకరించాను' అని వివరించిన ఆమె.. వచ్చే ఏడాది మార్చి 5న నేపాల్ పార్లమెంటు ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు. ఆ తర్వాత అధికారాన్ని కొత్త పార్లమెంటుకు అందించి పదవి నుంచి తప్పుకుంటానని వివరించారు. 'జెన్ జీ డిమాండ్లకు అనుగుణంగా పని చేయాల్సిన బాధ్యత మా మీద ఉన్నది. అవి నీతిని అతం చేయాలని, సుపరిపాలన, ఆర్థిక సమానత్వాన్ని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ వైపుగ వైపుగానే మేం దృష్టి సారించాల్సి ఉన్నది' అని వివరించారు. అవినీతికి వ్యతిరేకంగా చేసిన జెన్ జీ నిరస నలను ఆమె ప్రశంసించారు. ఈ నిరసనల్లో మరణించిన వారిని అమరులుగా గుర్తిస్తా మని, వారి కుటుంబాలకు 10 లక్షల నేపాలీ రూపాయల నష్టపరిహారం చెల్లిస్తా మని ఆమె ప్రకటించారు. ఈ ఆందోళనల్లో గాయాలపాలైన వారి వైద్య ఖర్చులను భరించడంతోపాటు వారిని ఆర్థికంగా అదుకునే బాధ్యతను కూడా తమ తాత్కాలిక ప్రభుత్వం తీసుకుంటుంద న్నారు. ఆందోళనల పేరుతో పథకం ప్రకారం ప్రణాళికలు అమలు చేసినట్లు కని పిస్తోందన్న ఆమె.. వ్యక్తిగత ఆస్తులు నష్ట పోయిన వారిని కూడా అదుకునే ప్రయత్నం చేస్తామని చెప్పారు. నేపాల్ ఆర్థిక సంక్షోభంలో ఉందని, ఈ పరిస్థితిని చక్కదిద్దడమే తాత్కాలిక ప్రభుత్వం ముందున్న ప్రధాన అంశమని పేర్కొన్నారు.

# నా బుర్ర విలువ రూ.200 కోట్లు

**డబ్బుకు కొదవలేదు.. ఎవర్నీ మోసం చెయ్యాల్సిన అవసరం లేదు**

**ఈ20 పెట్రోలు ఆరోపణలను ఖండించిన**

**కేంద్రమంత్రి గడ్కరీ**



తన వ్యక్తిగత లాభం కోస మే ఈ20 పెట్రోల్ను తీసుకొ స్తున్నారంటూ వస్తున్న ఆరోపణ లను కేంద్ర రవాణ, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఖండిం చారు. తన మెదడే నెలకు రూ.200 కోట్లు సంపాదించేంత విలువైనదని చెప్పిన ఆయన.. తను ప్రతిపైసాని జాయితీగానే సంపాదిస్తానని, ఎవర్నీ మోసం చెయ్యనని చెప్పారు. 'నా బ్రెయిన్ నెలకు రూ.200 కోట్లు సం పాదించేంత విలువైంది. నిజాయితీగా ఎలా సంపాదించాలో నాకు తెలుసు' అని గడ్కరీ అన్నారు. తన వద్ద డబ్బులకు కొదవ లేదని కూడా చెప్పారు. తన కొడుకులను వ్యాపా రం విషయంలో తాను సలహాలు మాత్రమే ఇస్తానని, అంతేకానీ ఫ్రాడ్ చెయ్యనని గడ్కరీ తెలి పారు. 'నా కొడుకు ఇటీవ లే 800 కంటైనర్ల యాపి ల్ను ఇరాన్ నుంచి దిగు మతి చేసుకున్నాడు. వెయ్యి కంటైనర్ల అరటిపండ్లను ఇరాన్కు ఎగుమతి చేశాడు. ఇరాన్తో డబ్బు రూపేణా ఎలాంటి లావాదేవీలు లేపు, తను ఇంపోర్ట్, ఎక్స్పోర్ట్ వ్యా పారం చేస్తున్నాడు. నాకు ఒక షుగర్ ఫ్యాక్టరీ, ఒక డిస్టిలరీ, ఒక పవర్ ప్లాంట్ ఉన్నాయి. నా స్వలాభం కోసం వ్యవసాయంతో ప్రయోగాలు చెయ్యను" అని గడ్కరీ వివరించారు.

# జీఎస్టీ సంస్కరణలు దేశంలోని ప్రతి పౌరుడి విజయం

**ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్**



జీఎస్టీ సంస్కరణలు దేశంలోని ప్రతి పౌరుడికి, లభించిన భారీ విజయ మని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. చెన్నైలో జరిగిన 'ఎదుగుతున్న భారత్ కోసం పన్ను సంస్కరణలు అనే కార్యక్రమంలో మాట్లాడిన నిర్మలా సీతారామన్.. ప్రధాని మోడీ దీపావళి పండుగకు ముందే జీఎస్టీ సంస్కరణలు తీసుకురావాలని సూచించారు. అందుకనుగుణంగానే జీఎస్టీ ప్రయోజనాలు తెచ్చామని, తద్వారా దేశంలో లక్షలాది కుటుం బాలపై భారం తగ్గించామని చెప్పారు. ప్రజల సాధికారత ద్వారా మాత్రమే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందన్నారు. జీఎస్టీ కింద గతంలో 12 శాతం పన్ను విధించబడిన అన్ని వస్తువులలో 99 శాతం ఇప్పుడు 5 శాతానికి వచ్చాయని తెలిపారు. సందర్భంగా ఈ బీమా రంగంలో 100 శాతం ఎఫ్ఎఐలను ప్రతిపాదించే ఈ ఏడాది బీమా సవరణ బిల్లును రాబోయే శీతాకాల సమావేశాల్లో పార్లమెం టులో ప్రవేశపెట్టే అవకాశం ఉందని సంకేతాలిచ్చారు. యూనియన్ బడ్జెట్ సందర్భంగా ఆర్థిక మంత్రి. కొత్త తరం ఆర్థిక రంగ సంస్కరణల్లో భాగంగా బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమి తిని ప్రస్తుతం ఉన్న 74 శాతం నుంచి 100 శాతానికి పెంచాలని ప్రతిపాదించారు.

# వలసలపై హోరెత్తిన లండన్

**ఒకే రోజు వ్యతిరేక, అనుకూల నిరసనలు**

**పోరాడకపోతే చనిపోతారని వలస వ్యతిరేక ర్యాలీకి ఎలాన్ మస్క్ మద్దతు**

**లండన్:** బ్రిటన్‌లోని వలసదారులకు వ్యతిరేకంగా, అనుకూలంగా శనివారం లండన్‌లో జరిగిన రెండు ర్యాలీలు ఉద్రిక్తంగా మారాయి. 'వలస వ్యతిరేక ర్యాలీ'లో లక్ష మందికిపైగా పాల్గొన్నారు. ఈ ర్యాలీకి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతు తెలిపారు. ప్రధాని కీర్ స్టార్మర్ నేతృత్వంలోని ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని డిమాండ్ చేశారు. 'బ్రిటన్ ఇప్పుడు అక్రమ వలసలతో నిండిపోయింది. హింసను కోరుకోకపోయినా..విధ్వంసం మీ వరకు వస్తుంది. ఇప్పుడు మీ వద్ద ఉన్నవి రెండే మార్గాలు. తిరిగి పోరాడండి. లేదంటే చనిపోతారు' అని మస్క్ అన్నారు. మరోవైపు వలసదారులకు మద్దతుగా 'స్టాండ్ అప్ టు రేసిజమ్' పేరుతో మరొక గ్రూప్ నిరసనలు చేపట్టింది. ఈ రెండు నిరసనలు అదుపు తప్పడంతో హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణకు దారితీసింది. ఈ ఘటనల్లో 26 మంది పోలీసులు గాయపడ్డారు. ప్రదర్శన చివరి దశలో కొంతమంది అదుపు తప్పారు.

# ఉగ్రవాదులకు కాంగ్రెస్ మద్దతు

మొదటి పేజీ తరువాయి

గుప్పిస్తూ పాకిస్తాన్ స్వరం వినిపిస్తున్నదని పాప్లో శిక్షితులైన విగ్రవాదులకు, దొరలా టురాదులకు మద్దతునిస్తున్నదని ఆరోపిం చారు. ముఖ్యంగా అసోంలో ఓట్ల రాజకీ యాం కోసం.. ఓట్లు పెంచుకోవడానికి చొరబాటుదారులకు అండగా పిలిచి అక్కడ భూములు కట్టబెట్టిందని ఆరోపణలు గుప్పించారు. వారి ఓట్లను పొంది గెలనా అనే ఆశలో రాష్ట్ర బనాబాదు సమస్యలను తెచ్చిపెట్టారని పేర్కొన్నారు. తాము ఇప్పుడు దేశాబ్దాలుగా జరిగిన పొరపాట్లను సరిచేస్తున్నామన్నారు..



**డెమొగ్రఫీ మిషన్ తెస్తాం.**

అసోంలో ప్రధాన సమస్యల్లో ఒకటైన అక్రమ చొరబాట్లను అదురునేందుకు త్వరలోనే డెమొగ్రఫీ మిషన్ ద లాండ్ చేసేందుకు ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నదని మోడీ చెప్పారు. చొరబాటుడా ర్లతో భారత సరిహద్దు రాష్ట్రాల్లో డెమొగ్గ దీని మార్చే కురులు జరుగుతున్నాయని, వీటిని నిలువరించేందుకే ఈ మిషన్ ప్రారంభిస్తామని అన్నారు. బది దేశ భద్రతకు సంబంధించిన పెద్ద సమస్యని పేర్మొన్న ఆయన.. దొరబాటుదార్లను అదుకొని దేశ ప్రజలను కాపాటను ప్రభుత్వ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ ఫోకస్ అంతా ఓటుబ్యాంకు రాజకీయాల మీదనే ఉంటుందని, దేశం కోసం ఎప్పుడూ ఆలోచించదని అన్నారు. ఇప్పుడు జాతిని ద్వేష శక్తులకు చొరబాటుదార్లకు అండగా కాంగ్రెస్ నిలబడుతోంది. కాంగ్రెస్ ఉన్నప్పుడు అక్రము చొరబాట్లను ప్రోత్సహించింది. వాళ్లు మన దేశంలో శాశ్వతంగా సెటిల్ అయ్యేలా చేయడంతో పాటు దేశ భవిష్యత్తును వాళ్లే నిర్ణయించా లని కాంగ్రెస్ కోరుకుంటోంది' అని మోడీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

**ఖర్గే విమర్శలను గుర్తుచేసిన ప్రధాని..**

-2019లో ఇసోం గౌరవానికి ప్రతీక భూపిన్ హజారికను భారత రత్నతో గౌరవిం చిన రోజున. మోడీ ఈ అవార్డును సింగర్స్, డ్యాన్సర్ను ఇస్తున్నాడంటూ కాం గ్రెస్ చీఫ్ మల్లికార్జున్ మల్లికార్జున్ ఖర్గే చులకన చేశార కథనాన్ని సీఎం హిమంత బిశ్వ శ ర్మ నాకు చూపించారు అని అనాటి ఘటనను మోడీ గుర్తుచేసుకున్నారు. ఈ వ్యాఖ్య లపై విమర్శలు రావడంతో ఆ తర్వాత వివ రణనిచ్చిన అర్లే. హజారిక కృషితోనే ఆ పోం సంప్రదాయాలు అంతర్జాతీయ స్థాయికి ఎదిగాయణ కొనియాడారు.

**చొరబాటుదార నుంచి దేశాన్ని రక్షిస్తున్నాం**

దశాబ్దాలపాటు అసోంను పాలించిన కాంగ్రెస్.. బ్రహ్మపుత్ర నదిపై కేవలం మూడు బిడ్జీలే నిర్మించిందని, అదే తమ ప్రభుత్వంలో పదేళ్లలోనే ఆరు బిడ్జీలు నిర్మించామని మోడీ చెప్పారు. రాష్ట్రంలో తప్పులు, అక్ష మణలను బీజేపీ సంచేసించన్న ఆయన, కాంగ్రెస్ హయాంలో రైతుల భూములు, ప్రార్థనా స్థలాలు ఆక్రమణన ఈ తప్పులన్నీ సరిచేస్తున్నామని చెప్పాడు. దొడబాటుదార్లు ఆక్రమించిన లక్షలాది ఎదల భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందని, చొరబాటుదార్ల నుంచి దేశాన్ని రక్షించడమే బీటీపీ లక్ష్యమని సూడి తెలిపారు. అలాగే అసోంలోని డబుల్ ఇంజిన్ సర్కారు వల్ల రాష్ట్రం 13 శాతం వృద్ధి రేటుతో దూసుకుపో తోందని, దేశంలో హెల్త్ పాటీగా ఐసోలను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తు వామని మోడీ తెలిపాడు..

**కాంగ్రెస్తో జాగ్రత్త..**

1962 ఇండో-చైనా యుద్ధం తర్వాత ఈశాన్య రాష్ట్రాల ప్రజల గాయాలు మానలేదంటూ అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేసిన మోడీ.. నేరి కాంగ్రెస్ నేతలు ఆ గాయాలపై ఉప్పు వల్లుతున్నారని మండిపడ్డారు. ఆపరే షన్ సిందూర్తో పాకిస్తాన్లో దాక్కున్న ఉగ్రవాదులపై తాము దాడి చేశామని, కానీ కాంగ్రెస్ మాత్రం పాక్ ఆర్మీకే మద్దతిస్తోందని ఆయన విమర్శించారు. పాక్ చెప్పున్న అబద్ధాలనే కాంగ్రెస్ అజెండాగా మారాయని, అలాంటి కాంగ్రెస్ విషయంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని హెచ్చరించారు. భారత ఆర్మీని తృణీకరించిందని, పాక్ స్వరాన్ని వినిపిస్తున్నదని కాంగ్రెస్ పై మండిపడ్డారు.

# మహిళా సాధికారత నిరంతర ప్రక్రియ

**వారి భాగస్వామ్యం లేకుండా**

**ఏ దేశమూ అభివృద్ధి చెందలేదు**

**ఆడబిడ్డల స్వావలంబనతోనే వృద్ధి**

**అన్ని రంగాల్లోనూ వారికి సముచిత స్థానం**

**లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఉద్ఘాటన**

**తిరుపతిలో జాతీయ మహిళా సాధికార**

**కమిటీల తొలి సదస్సు ప్రారంభం**



**తిరుపతి/తిరుమల, సెప్టెంబరు 14 :** దేశంలో మహిళా శక్తి నానాటికీ పురోగమిస్తోందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. అనేక రంగాల్లో వారు తమ ప్రతిభను చాటుతున్నారని, ఆడబిడ్డలు విద్యావంతులై, స్వావలంబన సాధించినపుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. అప్పుడే భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని అన్నారు. తిరుపతిలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న పార్లమెంటరీ, అసెంబ్లీల మహిళా సాధికార కమిటీల తొలి జాతీయ సదస్సును ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సదస్సుకు పార్లమెంటు సహా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీల మహిళా ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ.. మహిళల నేతృత్వంలో సాధించే అభివృద్ధి, చిన్నారుల సంక్షేమాలే 'వికసిత్ భారత్' విధానాలకు పునాదులవుతాయని తెలిపారు. 'నారీ శక్తి వందన్' చట్టమనేది కేవలం ప్రాతినిధ్యం కోసమే కాదని, ప్రజాస్వామ్యంలో మహిళలకు తగినస్థానం కల్పించే దిశగా ఆ చట్టం ఓ చరిత్రాత్మక ముందడుగని అభివర్ణించారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని తీసుకువచ్చామన్నారు. మహిళా సాధికారత అనేది నిరంతరం కొనసాగాల్సిన ప్రక్రియగా పేర్కొన్నారు. దీనికోసం కొత్త చట్టాలు, విధానపరమైన సంస్కరణలు జరుగుతూనే ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ సదస్సులో పార్లమెంటరీ మహిళా సాధికార కమిటీతోపాటు దేశంలోని 20కి పైగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీల మహిళా కమిటీల సభ్యులు హాజరయ్యారన్నారు.

**స్వశక్తీకరణపై చర్చ: హరివంశ్**

సదస్సులో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్‌సింగ్ మాట్లాడుతూ.. తిరుపతిలో జరుగుతున్న తొలి జాతీయ మహిళా సాధికార సదస్సు మహిళా స్వశక్తీకరణపై లోతైన చర్చలకు వేదికగా నిలిచిందన్నారు. భారత రాజ్యాంగం మహిళల హక్కులకు బలమైన పునాదులు వేసిందన్నారు. పార్లమెంటరీ కమిటీలు... చట్టాల్లో మార్పులు, విధానాల సరళీకరణ, మౌలిక సదు-పాయాల కల్పన వంటి అంశాల్లో విశేష కృషి చేస్తున్నాయన్నారు. పార్లమెంటరీ మహిళా సాధికార కమిటీ ఛైర్‌పర్సన్ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ.. విద్య, ఆరోగ్యం, డిజిటల్ అక్షరాస్యత వంటి రంగాల్లో మహిళలను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ ద్వారా మహిళలకు ఆరోగ్యం, పోషణ, భద్రత, సామాజిక రక్షణతో పాటు నైపుణ్యాధారిత విద్య వంటి పథకాలు అమలవుతున్నాయని వివరించారు.

**సీఎం పర్యటన రద్దు**

తిరుపతిలో ఆదివారం ప్రారంభమైన జాతీయ మహిళా సాధికార సదస్సుకు సీఎం చంద్రబాబు హాజరుకావాల్సి ఉంది. అయితే, ఉండవల్లి నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరే సమయానికి ప్రతికూల వాతావరణం ఉండడంతో ఏవియేషన్ అధికారులు అనుమతి ఇవ్వలేదు. దీంతో సీఎం తన పర్యటనను రద్దు చేసుకున్నారు.

**ఎన్టీఆర్, బాబు మహిళా పక్షపాతులు!: వక్తలు**

మహిళా ప్రజాప్రతినిధుల సాధికార కమిటీల జాతీయ సదస్సులో దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్, ప్రస్తుత సీఎం చంద్రబాబు మహిళల అభివృద్ధి కోసం చేసిన కృషిని పలువురు వక్తలు కొనియాడారు. దేశంలోనే తొలిసారిగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అన్నారు. విద్య, ఉద్యోగాల్లోనూ మహిళలకు రిజర్వేషన్లు అమలు చేశారని తెలిపారు. ఆ తర్వాత చంద్రబాబు 30 ఏళ్ల కిందటే మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రాధాన్యమిచ్చారని చెప్పారు. మంత్రి పయ్యావుల కేశవ్, డిప్యూటీ స్పీకరు రఘురామకృష్ణరాజు కూడా ఇవే అంశాలను ప్రస్తావించారు. రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ కూడా ఎన్టీఆర్, చంద్రబాబులు.. మహిళాభివృద్ధికి ఇచ్చిన ప్రాధాన్యాన్ని వివరించారు.



**వారికి ఒకే పింఛన్ ఇవ్వాలి... ఓంబిర్లాకు వినతి**

పార్లమెంటేరియన్ జీతాలు, పెన్షన్ల చట్టాన్ని సవరించాలని ఉద్యమకారుడు డబ్ల్యూడీ గణేశ్ కోరారు. తిరుపతికి వచ్చిన లోకసభ స్పీకర్ ఓం బిర్లాను ఆదివారం కలసిన ఆయన ఈ మేరకు వినతిపత్రం ఇచ్చారు. రాష్ట్రాల్లో మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పెన్షన్ తీసుకునే ప్రజాప్రతినిధులకు మాజీ ఎంపీ కోటా కింద పింఛను ఇవ్వబోమన్న నిబంధనను చట్టం చేయాలని కోరారు.

**శ్రీవారి సేవలో..**

మహిళా ప్రజాప్రతినిధుల సాధికార కమిటీల జాతీయ సదస్సుకు వచ్చిన పలువురు ప్రముఖులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, శాసనసభ స్పీకర్ అయన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, రాజ్యసభ సభ్యురాలు సుధా నారాయణమూర్తి, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఆదివారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. కాగా, మహిళలపై శ్రీవారి అనుగ్రహం, ఆశీర్వాదం ఉండాలని ప్రార్థించినట్టు ఎంపీ పురందేశ్వరి తెలిపారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
Regional
సోమవారం 15 సెప్టెంబర్ 2025


# రోజూ దాల్చిన చెక్క పాలను తాగడం వల్ల ఇన్ని లాభాలు ఉన్నాయా..?

## తెలిస్తే వెంటనే తాగడం ప్రారంభిస్తారు..!



దాల్చిన చెక్కను మనం తరచూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. బిర్యానీ, పులావ్ వంటి వంటకాలతోపాటు మసాలా వంటల్లో దాల్చిన చెక్కను వేస్తుంటారు. దీంతో వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. దాల్చిన చెక్క ఘాటుగా ఉంటుంది. కనుక వంటల్లో వేస్తే కాస్త కారంగా అనిపిస్తుంది. అందుకని దాల్చిన చెక్కను కేవలం వంటల్లోనే వేస్తుంటారు. నేరుగా తినరు. అయితే దాల్చిన చెక్కను తీసుకోవడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దాల్చిన చెక్కను తీసుకుంటే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కానీ ఘాటుగా ఉంటుంది కాబట్టి దీన్ని నేరుగా తినలేరు. అయితే రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కాస్త దాల్చిన చెక్క పొడిని కలిపి తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలు కలుగుతాయి.

**డయాబెటిస్‌కు..**

దాల్చిన చెక్క పాలను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే ఇరిటబుల్ బౌల్ సింద్రోమ్ అనే సమస్య ఉన్నవారికి ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. దాల్చిన చెక్క పాలను తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దాల్చిన చెక్క వల్ల శరీరం ఇన్సులిన్‌ను మరింత మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. టైప్ 2 డయాబెటిస్ లేదా ప్రీ డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవచ్చు. రాత్రి పూట దాల్చిన చెక్క పాలను సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. నిద్ర చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

దాల్చిన చెక్క పాలను సేవిస్తే రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. పాలలో, దాల్చిన చెక్కలో ఉండే అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి. దీంతో సీజనల్‌గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అలాగే ఇన్‌ఫెక్షన్లు సైతం తగ్గుతాయి. పాలలో క్యాల్షియం అధికంగా ఉంటుంది. కనుక దాల్చిన చెక్క పొడి కలిపిన పాలను తాగుతుంటే శరీరానికి క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా మార్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే దాల్చిన చెక్కలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతాయి. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**బరువు తగ్గేందుకు..**

దాల్చిన చెక్క పాలను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అధిక బరువును తగ్గించుకోవచ్చు. శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు ఈ పాలను రోజూ సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. అయితే కొవ్వు తీసిన పాలను తాగాల్సి ఉంటుంది. దాల్చిన చెక్క పాలలో సినమాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. కనుక శరీరం లోపల, బయట ఉండే వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి బయట పడవచ్చు. ఇలా దాల్చిన చెక్క పాలను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే గర్భిణీలు, అలర్జీలు ఉన్నవారు, రక్తాన్ని పలుచగా చేసే మందులను వాడేవారు, లివర్ సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ పాలను తాగకూడదు.

# పీరియడ్స్ వాయిదా వేసేందుకు పిల్స్ వాడుతున్నారా..?



పెళ్లిళ్లు, దేవాలయాలు, ఇతర పర్యాటక ప్రాంతాలకు వెళ్లిన సమయంలో మహిళలు పీరియడ్స్‌తో ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు వాయిదా వేసుందుకు మాత్రలను ఆశ్రయిస్తుంటారు. ఈ మాత్రలు పీరియడ్స్‌ని తాత్కాలికంగా నియంత్రించేందుకు సహాయపడుతా యి. కానీ, వాటిని అనవసరంగా.. పదపదే వినియోగించడం వల్లతీసుకోవడం వల్ల మీ ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**తీవ్రమైన దుష్ప్రభావాలు**

మహిళల్లో హార్మోన్స్ మార్పులు పీరియడ్ సమయాన్ని నిర్ణయిస్తాయని వైద్యులు చెబుతున్నారు. ప్రతి నెలా మొదటి రెండువారాల్లో అండాశయాల ద్వారా ఉత్పత్తి అయ్యే ఈస్ట్రోజెన్ హార్మోన్ కారణంగా గర్భాశయ లోపలి గోడలని కప్పుతూ ఉండే మృదువైన ఎండోమెట్రియమ్ అనే పొర బాగా ఎదిగి, మందంగా మారుతంది. అధిక రక్త ప్రసరణతో గర్భధారణకు ఈ పొర సిద్ధంగా ఉంటుంది. నెలమధ్యలో విడుదలయ్యే అండం, వీర్యకణంతో కలసి ఫలదీకరణం చెంది పిండం ఏర్పడితే.. ఈ ఎండోమెట్రియమ్ పొర ఆ పిండానికి కావాల్సిన పోషకాలను, రక్త సరఫరాను అందిస్తూ అది గర్భాశయంలో అతుక్కుపోయి ఎదగడానికి సహాయపడుతుంది. ఒవ్యులేషన్ తర్వాత రెండువారాలు ప్రొజెస్టెరాన్ ఎండోమెట్రియమ్ పొరను రక్షిస్తుంది. గర్భధారణ జరగకపోతే ప్రొజెస్టెరాన్ స్థాయిలు గణనీయంగా పడిపోతాయి. దాంతో ఈ ఎండోమెట్రియమ్ పొర ప్రతి నెలా బ్లీడింగ్ రూపంలో బయటకు వెళ్లిపోతుంది. అయితే, ఈ పీరియడ్స్ ఆలస్యంగా వచ్చేందుకు భారీగా మాత్రలను వినియోగించే ధోరణి పెరుగుతోందని.. దాంతో మహిళలు తీవ్రమైన దుష్ప్రభావాలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు.

**దుష్ప్రభావాలు ఏమిటి?**

పీరియడ్స్ వాయిదా వేసుకుందుకు మాత్రలు వాడడం సరికాదని వైద్యులు పేర్కొంటున్నారు. పీరియడ్స్ ఇబ్బంది నుంచి తప్పించుకోవడడానికి ఈ మాత్రలు సహాయపడుతాయని.. ఈ మందులు పదే పదే వేసుకోవడంతో శరీరంలోని హార్మోన్లపై ప్రభావం పడుతుందని.. నెలసరి క్రమం తప్పే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. గర్భనిరోధక మాత్రల్లో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ వంటి హార్మోన్లు ఉంటాయి. ఇవి శరీరం సహజ హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి. వీటిని క్రమం తప్పకుండా, అధికంగా వాడటం వల్ల తలనొప్పి, తల తిరగడం, మానసిక స్థితిలో మార్పులు వస్తుంటాయి. వికారం, రొమ్ముల్లో గడ్డలు, బరువు పెరగడం వంటి సమస్యలు వస్తాయి. వైద్యుల సూచనలు, సలహాలు లేకుండా ఈ మాత్రలను ఎక్కువగా తీసుకోవడం రక్తం గడ్డకట్టడం, గుండె జబ్బులు.. స్ట్రోక్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. అలాగే, కొంతమంది మహిళల్లో ఈ మాత్రలు పునరుత్పత్తిపై ప్రభావం చూపుతాయి.

**ఈ మాత్రలను ఎవరు తీసుకోకూడదు?**

ఇప్పటికే థైరాయిడ్, డయాబెటిస్, అధిక రక్తపోటు, రక్త సంబంధిత వ్యాధులు ఉన్న మహిళలు వైద్యులను సంప్రదించకుండా ఎట్టిపరిస్థి తుల్లోనూ ఈ మాత్రలు తీసుకోకూడదు. ఇవి 40 ఏళ్లు పైబడిన మహిళలు, ధూమపానం చేసే మహిళలకు మరింత ప్రమాదకరం హెచ్చరిస్తున్నా రు. ఏదైనా ప్రత్యేక కారణం వల్ల పీరియడ్స్ వాయిదా వేయాల్సి వస్తే ముందుగా గైనకాలజిస్ట్‌ను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి స్త్రీ శరీరం భిన్నంగా ఉంటుందని.. కాబట్టి ఒకరికి సురక్షితమైనా.. మరొకరికి హానికరంగా ఉండొచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# విటమిన్ పి నిజంగానే ఉందా..?

## దీన్ని పొందాలంటే ఏం చేయాలి..? దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయి..?

మన ఆరోగ్యం కోసం పోషకాలు ఉండే ఆహారాలను తినాలని వైద్యులు, పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. పోషకాల విషయానికి వస్తే వాటిల్లో స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు అని రెండు రకాలు ఉంటాయి. పిండి పదార్థాలు, కొవ్వులు, ప్రోటీన్లను స్థూల పోషకాలు అని పిలుస్తారు. ఇవి మన శరీరానికి పెద్ద మొత్తంలో అవసరం అవుతాయి. కనుక వీటిని రోజూ అధికంగా తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే విటమిన్లు, మినరల్స్, ఇతర సమ్మేళనాలను సూక్ష్మ పోషకాలు అంటారు. ఇవి మనకు చాలా స్వల్ప మోతాదులో అవసరం అవుతాయి. కనుక రోజూ తీసుకోకపోయినా సూక్ష్మ పోషకాలు ఉండే ఆహారాలను తరచూ తినాల్సి ఉంటుంది. లేదంటే పోషకాహార లోపం ఏర్పడుతుంది. అయితే సూక్ష్మ పోషకాల విషయానికి వస్తే వాటిల్లో మనకు ఈ మధ్య కాలంలో విటమిన్ పి అనే పదం ఎక్కువగా వినిపిస్తోంది. అయితే విటమిన్ పి నిజంగానే ఉందా..? ఉంటే దాన్ని ఎలా పొందాలి..? దాంతో ఎలాంటి లాభాలు కలుగుతాయి..? వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**విటమిన్ పి అంటే..**

విటమిన్ పి అన్న పోషక పదార్థం వాస్తవానికి ఎక్కడా లేదు. అసలు పి విటమిన్ అన్నదే లేదు. శాస్త్రీయంగా పి విటమిన్ ఉన్నట్లు ఎక్కడా నిరూపణ కాలేదు. మరి పి విటమిన్ అనే పదాన్ని ఎందుకు ఎక్కువగా ఉపయోగిస్తున్నారు..? అంటే.. 1930లలో నారింజ పండ్ల నుంచి తీసిన ఒక సమ్మేళనాన్ని విటమిన్ పిగా పేర్కొన్నారు. ఇది విటమిన్ సి ని పోలి ఉంటుంది. రక్త నాళాల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. దానికి సూచనగా %జూవతీఎమఎఅశ్రీఱఎ% అనే పదాన్ని వాడి ఆ సమ్మేళనానికి విటమిన్ పి అని పేరుపెట్టారు. కానీ తరువాతి కాలంలో ఆ సమ్మేళనాన్ని విటమిన్ల జాబితా నుంచి తొలగించారు. విటమిన్ అన్న పోషకానికి ఆ సమ్మేళనం సరిపోలలేదు. అందుకని ఆ సమ్మేళనాన్ని పి విటమిన్ అని పిలవడం మానేశారు. అయితే సైంటిస్టులు పి విటమిన్ అన్న దానికి మాత్రం మరో నిర్వచనం ఇచ్చారు. ఫ్లేవనాయిడ్స్, బయో ఫ్లేవనాయిడ్స్ వంటి సుమారు 6వేల రకాలకు పైగా ఫ్లేవనాయిడ్స్‌ను ఒక గ్రూప్ గా చేర్చి దాన్ని పి విటమిన్‌గా వ్యవహరించడం మొదలు పెట్టారు. అలా పి విటమిన్ మళ్లీ వాడుకలోకి వచ్చింది. కానీ వాస్తవంగా ఇది విటమిన్ల జాబితాకు మాత్రం చెందదు. అయినప్పటికీ దీన్ని ఒక ప్రత్యేకమైన పోషక పదార్థంగా పేర్కొని దీంతో లాభాలు కలుగుతాయని చెబుతున్నారు.




**లాభాలు ఏమిటి..?**


విటమిన్ పిగా చెబుతున్న సమ్మేళనాలు ఫ్లేవనాయిడ్స్ జాబితాకు చెందుతాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లుగానే కాక యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలుగా కూడా పనిచేస్తాయి. ఫ్లేవనాయిడ్స్ వల్ల శరీరంలో ఉత్పత్తి అయ్యే ఫ్రీ ర్యాడికల్స్ తొలగించబడతాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీ సంబంధ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. ఫ్లేవనాయిడ్స్ వల్ల మనం తినే ఆహారాల్లో ఉండే విటమిన్ సి ని శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల రక్త నాళాలు ఆరోగ్యంగా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఫ్లేవనాయిడ్స్ వల్ల శరీరంలో ఉండే వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

**ఏయే ఆహారాలను తినాలి..?**

ఫ్లేవనాయిడ్స్ బీపీని నియంత్రించడంలో సహాయం చేస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఫ్లేవనాయిడ్స్ వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. దగ్గు, జలుబు వంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ఫ్లేవనాయిడ్స్ వల్ల మెదడు పనితీరు మెరుగు పడి యాక్టివ్‌గా మారుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. ఇక విటమిన్ పి (ఫ్లేవనాయిడ్స్) మనకు సిట్రస్ ఫలాల్లో అధికంగా లభిస్తుంది. నారింజ, నిమ్మ, గ్రేప్ ఫ్రూట్ వంటి పండ్లతోపాటు బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప బెర్రీలు, బ్లాక్ బెర్రీలలో ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. అలాగే డార్క్ చాకొలెట్, బ్లాక్ టీ, గ్రీన్ టీ, యాపిల్స్, ఆకుకూరలు, ఉల్లిపాయలు, ద్రాక్ష వంటి ఆహారాలను తినడం వల్ల వీటిని అధికంగా పొందవచ్చు.ం

# వర్షాకాలంలో జాగ్రత్త..

## పిల్లలు ఈ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది.!



వర్షాకాలం.. పిల్లల ఆరోగ్యంపై అత్యధిక ప్రభావాన్ని చూపుతోంది. ఎందుకంటే వారి రోగనిరోధక శక్తి పెద్దల కంటే బలహీనంగా ఉంటుంది. పాఠశాలకు వెళ్లే పిల్లలలో వ్యాధులు వ్యాప్తి చెందే వేగం పెరుగుతుంది. కాబట్టి, తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే, ఈ సీజన్‌లో పిల్లలు ఏ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉందో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఫ్లూ, వైరల్ ఇన్ఫెక్షన్లు**

వర్షాకాలంలో గాలిలో తేమ పెరగడం వల్ల బ్యాక్టీరియా, వైరస్‌లు వేగంగా వ్యాపిస్తాయి. ఇవి ఫ్లూ, వైరల్ ఇన్ఫెక్షన్‌కు దారితీస్తాయి. పిల్లలకు ఆకస్మిక జ్వరం, గొంతు నొప్పి, తలనొప్పి, అలసట వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది.

**డెంగ్యూ**

వర్షాకాలంలో, చాలా చోట్ల నీరు నిలిచిపోతుంది. డెంగ్యూను వ్యాప్తి చేసే ఏడిస్ దోమ అక్కడ వృద్ధి చెంది పగటిపూట అందరినీ కుదుతుంది. అకస్మాత్తుగా అధిక జ్వరం, తలనొప్పి, కళ్ళ వెనుక నొప్పి, వాంతులు, శరీరం అంతటా నొప్పి వంటి లక్షణాలు ఉంటాయి. అంతేకాకుండా డెంగ్యూ వచ్చినప్పుడు చిన్న పిల్లలలో, ప్లేట్‌లెట్ల సంఖ్య వేగంగా తగ్గుతుంది, ఇది చాలా ప్రమాదకరం.

**మలేరియా**

మలేరియా అనాఫిలిస్ దోమ ద్వారా వ్యాపిస్తుంది, ఇది వరదలు, మురికి నీరు ఉన్న ప్రాంతాలలో వృద్ధి చెందుతుంది. పిల్లలకు మలేరియా వచ్చినప్పుడు, వారికి తరచుగా అధిక జ్వరం, వణుకు, చెమట, తలనొప్పి, వాంతులు వంటి సమస్యలు ఉంటాయి. ఎక్కువ కాలం చికిత్స చేయకపోతే రక్తహీనత, బలహీనతతో బాధపడవచ్చు, ఇది వారి అభివృద్ధిని కూడా ప్రభావితం చేస్తుంది.

**ఎలా రక్షించుకోవాలి?**

పిల్లలు వర్షపు నీటిలో ఆడుకోకుండా చూడండి.

శుభ్రమైన, గోరు వెచ్చని నీటిని మాత్రమే పిల్లలకు ఇవ్వండి.

ఇంటి లోపల, చుట్టుపక్కల నీరు పేరుకుపోకుండా చూసుకోండి.

పిల్లల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించండి.

పిల్లలకి జ్వరం లేదా దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.

# పాక్ చిత్తు..

**కుల్దీప్, అక్షర్, బుమ్రా విజృంభణ**
**9వికెట్లకు 127 పరుగులు**
**రాణించిన సూర్యకుమార్, అభిషేక్**

# భారత్ భారీ విజయం



**ఆసియాకప్‌లో దాయాది పాకిస్థాన్‌పై భారత్ బెబ్బులిలా గర్జించింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన తొలి పోరులో పాక్‌ను చీల్చిచెండాడుతూ టీమ్ఇండియా విజయబావుటా ఎగురవేసింది. బాయ్‌కాట్ నిరసన మధ్య ఉద్విగ్నంగా సాగిన మ్యాచ్‌లో పాక్‌ను తమ స్పిన్ తంత్రంతో పడగొడుతూ స్వల్ప స్కోరుకే పరిమితం చేసింది. ఆపరేషన్ స్పిన్ త్రయం కుల్దీప్‌యాదవ్, అక్షర్‌పటేల్, వరుణ్ ధాటికి పాక్ చిగురుటాకులా వణికింది. బంతి ముట్టుకుంటే ఔట్ అన్న రీతిలో మన స్పిన్నర్లు పాక్‌పై ముప్పేటా దాడి చేశారు. స్వల్ప లక్ష్యఛేదనలో యంగ్‌డైనమిక్ అభిషేక్ వీరవిహారం చేయగా, సూర్యకుమార్, తిలక్‌వర్మ జట్టును గెలుపు తీరాలకు చేర్చారు. కనీసం కరచాలనం లేకుండానే పాక్‌పై భారత్ భారీ విజయాన్ని ఖాతాలో వేసుకుంది.**



దుబాయ్: పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా 'మ్యాచ్ బాయ్‌కాట్' నేపథ్యంలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్‌దే పైచేయి అయ్యింది. ఆదివారం వార్‌వన్‌సైడ్ అన్నట్లు సాగిన మ్యాచ్‌లో టీమ్ఇండియా 7 వికెట్ల తేడాతో పాక్‌పై ఘన విజయం సొంతం చేసుకుంది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలతో భారత్ నాలుగు పాయింట్లతో గ్రూపు-ఏలో అగ్రస్థానంలో కొనసాగుతున్నది. కుల్దీప్‌యాదవ్(3/18), అక్షర్‌పటేల్ (2/18), బుమ్రా (2/28) ధాటికి పాక్ 20 ఓవర్లలో 127/9 స్కోరుకు కుప్పకూలింది. ఫర్హాన్(40), అఫ్రిదీ(33 నాటౌట్) రాణించారు. లక్ష్యఛేదనలో భారత్ 15.5 ఓవర్లలో 131/3 స్కోరు చేసింది. కెప్టెన్ సూర్యకుమార్(47 నాటౌట్), అభిషేక్‌వర్మ(31), తిలక్‌వర్మ(31) విజయంలో కీలకమయ్యారు. ఈనెల 19న ఒమన్‌తో భారత్ తలపడనుంది.

**స్పిన్ ఉచ్చులో పాక్**

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పాకిస్థాన్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. హార్దిక్ పాండ్యా వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్ మొదటి బంతికే పాక్ ఓపెనర్ సయిమ్ అయూబ్(0) డకౌట్‌గా వెనుదిరిగాడు. హార్దిక్ బంతిని షాట్ ఆడే క్రమంలో పాయింట్‌లో బుమ్రాకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆరు బంతుల తేడాతో మహమ్మద్ హారిస్(3) బుమ్రా ఖాతాలో చేరాడు. అయూబ్‌ను అనుసరిస్తూ డీప్ బ్యాక్‌వర్డ్ స్కేర్‌లో హార్దిక్ పట్టిన క్యాచ్‌తో హారిస్ రెండో వికెట్‌గా ఔట్ కావడంతో పాక్ 6 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో ఫర్హాన్(40), ఫకర్ జమాన్(17) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే బాధ్యతను భుజానేసుకున్నారు. వీరిద్దరు మరో వికెట్ పడకుండా జాగ్రత్తపడుతూ అడపాదడపా బౌండరీలు సాధించడంతో పవర్‌ప్లే ముగిసే సరికి పాక్ 2 వికెట్ల నష్టానికి 42 పరుగులు చేసింది. బౌలింగ్ మార్పుగా వచ్చిన అక్షర్‌పటేల్..ఎనిమిదో ఓవర్‌లో జమాన్‌ను ఔట్ చేసి పాక్ వికెట్ల పతనానికి నాంది పలికాడు. భారీ షాట్ ఆడే క్రమంలో లాంగ్‌ఆన్‌లో తిలక్‌వర్మ పట్టిన క్యాచ్‌తో జమాన్ ఔట్ కావడంతో మూడో వికెట్‌కు 39 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఇక్కణ్నుంచి భారత స్పిన్నర్లు పాక్ బ్యాటర్లు లక్ష్యంగా వికెట్ల వేట కొనసాగించారు. ఓవర్ తేడాతో కెప్టెన్ సల్మాన్ అగా(3)ను తన ఖాతాలో వేసుకోవడంతో పాక్ కష్టాలు మరింత రెట్టింపయ్యాయి. ఇదే అదనుగా తమ అమ్ములపొదిలోని కీలక అస్త్రమైన చైనామన్ స్పిన్నర్ కుల్దీప్‌యాదవ్‌ను సూర్యకుమార్ ప్రయోగించడం బాగా కలిసొచ్చింది. కుల్దీప్ 13వ ఓవర్‌లో వరుస బంతుల్లో హసన్ నవాజ్(5), మహమ్మద్ నవాజ్(0) వెంటవెంటనే ఔట్ చేయడంతో పాక్ 65 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. ఓవైపు సహచరులు పెవిలియన్‌కు క్యూ కడుతున్నా..ఫర్హాన్ పరిణతి కనబరిచాడు. మరోమారు బౌలింగ్‌కు వచ్చిన కుల్దీప్..ఈసారి ఫర్హాన్‌ను ఔట్ చేయడంతో పాక్ 100 పరుగుల లోపే కుప్పకూలుతుందనుకున్నారు. ఆఖర్లో అఫ్రిదీ(16 బంతుల్లో 33 నాటౌట్, 4 సిక్స్‌లు) బ్యాటు ఝులిపించడంతో పాక్‌కు గౌరవప్రదమైన స్కోరు దక్కింది. మొత్తంగా స్పిన్నర్లు కుల్దీప్, అక్షర్, వరుణ్..పాక్ నడ్డివిరువడంలో కీలకమయ్యారు.

## నో షేక్ హ్యాండ్..

భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌లో ఒక ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మ్యాచ్ టాస్ సమయంలో ఇరు జట్ల కెప్టెన్లు సూర్యకుమార్‌యాదవ్, సల్మా న్ ఒకరికొకరు కరచాలనం చేసుకోలేకపోయారు. మామూలుగా టాస్ వేసేటప్పుడు కెప్టెన్లు తమ జట్ల వివరాలను ఒకరికొకరు అందజేసుకుంటూ షేక్ హ్యాండ్ఇచ్చుకోవడం ఆనవాయితీ. కానీ పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే మ్యాచ్ బాయ్‌కాట్ అంటూ తీవ్ర నిరసన వ్యక్తమవుతున్న క్రమంలో సూర్యకుమార్..పాక్ కెప్టెన్ సల్మాన్ వైపు కనీసం కన్నెత్తి కూడా చూడలేదు. ఇద్దరు కెప్టెన్లు తమ జట్టుకు సంబంధించిన టీమ్ షీట్లను మ్యాచ్ రిఫరీ అండీ పైక్రాఫ్ట్‌కు అందించి ఎవరి స్థానాల్లో నిలుచున్నారు. రవిశాస్త్రి వ్యాఖ్యాతగా వ్యవహరించాడు.

**భారత్ ఆడుతూ పాడుతూ**

పాక్ నిర్దేశించిన లక్ష్యాన్ని భారత్ ఆడుతూ పాడుతూ ఛేదించింది. పాక్ స్టార్ బౌలర్ అఫ్రిదీ వేసిన తొలి రెండు బంతులను కండ్లు చెదిరే రీతిలో అభిషేక్‌శర్మ ఫోర్, సిక్స్‌గా మలిచి ఇన్నింగ్స్ ఎలా ఉండబోతుందో చెప్పకనే చెప్పాడు. మరో ఎండ్‌లో అగ్నికి ఆయువు తోడైనట్లు శుభ్‌మన్‌గిల్ వరుసగా రెండు ఫోర్లు కొట్టి జోరు పెంచాడు. అయితే అయూబ్ ఊరించే బంతిని ముందుకొచ్చి ఆడే క్రమంలో గిల్(10) స్టంపౌట్ అయ్యాడు. ఓవైపు గిల్ ఔటైనా..అభిషేక్..అఫ్రిదీని బాదడం ఆపలేదు. మళ్లీ ఓ ఫోర్, సిక్స్‌తో గట్టిగా అరుసుకున్నాడు. మరుసటి ఓవర్‌లో అయూబ్‌ను వరుసగా రెండు ఫోర్లు బాదిన అభిషేక్..అష్రఫ్‌కు క్యాచ్ ఇచ్చి రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ క్రమంలో తిలక్‌వర్మ, సూర్యకుమార్ ఇన్నింగ్స్ బాధ్యతను తీసుకోగా, పవర్‌ప్లే పూర్తయ్యే సరికి టీమ్ఇండియా 64/2 స్కోరు చేసింది. పాక్‌కు ఏమాత్రం అవకాశమివ్వని ఈ ఇద్దరు బౌండరీలతో లక్ష్యాన్ని కరిగించే ప్రయత్నం చేశారు. సాఫీగా సాగుతున్న సమయంలో అయూబ్ బౌలింగ్‌లో తిలక్ ఔట్ కావడంతో మూడో వికెట్‌కు 56 పరుగుల పార్టనర్‌షిప్‌కు బ్రేక్ పడింది. తిలక్ తర్వాత క్రీజులోకి వచ్చిన శివమ్‌దూబే..సూర్యకు జతకలిశాడు. వీరిద్దరు మరో వికెట్ పడకుండా జట్టును గెలుపు తీరాలకు చేర్చారు.

**సంక్షిప్త స్కోర్లు**

పాకిస్థాన్: 20 ఓవర్లలో 127/9 (ఫర్హాన్ 40, అఫ్రిదీ 33 నాటౌట్, కుల్దీప్ 3/18, అక్షర్ 2/18)

భారత్: 15.5 ఓవర్లలో 131/3 (సూర్యకుమార్ 47 నాటౌట్, అభిషేక్ 31, అయూబ్ 3/35).

# భారత్ పసిడి పంచ్

**జైస్మిన్, మీనాక్షికి స్వర్ణాలు.. నుపుర్‌కు రజతం, పూజకు కాంస్యం**
**ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్**



**లివర్‌పూల్ :** ప్రతిష్టాత్మక ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత మహిళా బాక్సర్లు తమ పంచ్ పవర్ చూపించారు. ఆదివారం ముగిసిన మెగాటోర్నీలో జైస్మిన్ లంబోరియా, మీనాక్షి హుడా పసిడి పతకాలతో కొత్త చరిత్ర లిఖించగా, నుపుర్ షెరాన్‌కు రజతం, పూజారాణి కాంస్య పతకాలతో మెరిశారు. విదేశీ గడ్డపై భారత మహిళా బాక్సర్లకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం. శనివారం అర్ధరాత్రి జరిగిన మహిళల 57కిలోల ఫైనల్ బౌట్‌లో జైస్మిన్ 4-1 తేడాతో జులియా సెజెరెమెటా(పోలాండ్)పై అద్భుత విజయం సాధించింది. మెగాటోర్నీలో ఆది నుంచి ఎదురైన ప్రత్యర్థినల్లా చిత్తు చేసిన జైస్మిన్ ఫైనల్లోనూ అదే జోరు కనబరిచింది. పోలాండ్ బాక్సర్‌కు ఏమాత్రం అవకాశమివ్వకుండా పవర్‌ఫుల్ పంచ్‌లతో చెలరేగుతూ కీలక పాయింట్లు ఖాతాలో వేసుకుంది. మహిళల 48కిలోల తుదిపోరులో మీనాక్షి 4-1 తేడాతో నజిమ్ కిజ్బె(కజకిస్థాన్)పై విజయంతో పసిడి పతకాన్ని ముద్దాడింది. అంచనాల్లేకుండా బరిలోకి దిగిన మీనాక్షి తొలిసారి ప్రపంచ చాంపియన్‌షిప్ స్వర్ణాన్ని ఖాతాలో వేసుకుంది. గత జూలైలో కజికిస్థాన్ బాక్సర్ చేతిలో ఎదురైన ఓటమికి మీనాక్షి తాజాగా ప్రతీకారం తీర్చుకుంది. మెగాటోర్నీలో పసిడి పతకాలు గెలువడం ద్వారా మేరీకోమ్, నిఖత్ జరీన్, సరితాదేవి, జెన్నీ ఆర్‌ఎల్, లేఖా, నీతూ గంగాస్, లవ్లీనా బొర్గోహై సరసన జైస్మిన్, మీనాక్షి నిలిచారు. ఇదిలా ఉంటే 80ంకిలోల ఫైనల్ బౌట్‌లో నుపుర్ 2-3 తేడాతో అగాట కాక్‌మార్స్(పోలాండ్) చేతిలో ఓడి రజతంతో సరిపెట్టుకుంది. మహిళల 80కిలోల సెమీస్‌లో పూజారాణి 1-4 తేడాతో ఎమిలీ అస్కిత్(బ్రిటన్) చేతిలో ఓడి కాంస్యం ఖాతాలో వేసుకుంది. మొత్తంగా పురుషులు నిరాశపరిచిన చోట మహిళలు తమ సత్తా ఏంటో చూపెట్టారు.

# సాత్విక్ జోడీకి రన్నరప్

హాంకాంగ్: హాంకాంగ్ బ్యాడ్మింటన్‌లో భారత షట్లర్లకు నిరాశే ఎదురైంది. గెలిచి టైటిళ్లతో మెరుస్తారనుకున్న సాత్విక్, చిరాగ్ జోడీతో పాటు లక్ష్యసేన్ రన్నరప్ టైటిళ్లతో సరిపెట్టుకున్నారు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టి జోడీ 21-19, 14-21, 17-21తో చైనా ద్వయం లియాంగ్ వీ కెంగ్, వాంగ్ చాంగ్‌పై ఓటమిపాలైంది. గంట పాటు సాగిన తుదిపోరులో తొలి గేమ్ గెలిచిన సాత్విక్, చిరాగ్ జంటకు ఒలింపిక్ రజత విజేత చైనా షట్లర్లు అద్భుతంగా పుంజుకుని వరుసగా రెండుగేమ్‌లతో మ్యాచ్‌ను తమ వశం చేసుకున్నారు. ముఖాముఖి పోరులో చైనా జోడీపై 7-6 ఆధిక్యంలో ఉన్న సాత్విక్, చిరాగ్ స్థాయికి తగ్గ ప్రదర్శన కనబర్చలేకపోయారు. మరోవైపు పురుషుల సింగిల్స్ ఫైనల్లో యువ షట్లర్ లక్ష్యసేన్ 15-21, 12-21తో ప్రపంచ నంబర్ ఫోర్ షట్లర్ లీ షీ షెంగ్ చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచాడు. తొలి గేమ్‌లో 4-0 ఆధిక్యం కనబరిచిన లక్ష్యసేన్ అదే దూకుడు కొనసాగించలేకపోయాడు. ఇదే అదనుగా లీ షెంగ్ కండ్లు చెదిరే స్మాష్‌లతో వరుస గేముల్లో సేన్‌ను చిత్తుచేశాడు.

# అమ్మాయిలకు చుక్కెదురు.. ఆసీస్ చేతిలో భారీ ఓటమి



ముల్లాన్‌పూర్: స్వదేశం వేదికగా త్వరలో మొదలయ్యే ప్రపంచకప్ టోర్నీకి సన్నాహకంగా ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో భారత మహిళల జట్టుకు చుక్కెదురైంది. మెగాటోర్నీ కోసం పూర్తి స్థాయిలో సిద్ధమవుదామనుకున్న టీమ్ఇండియాకు ఆసీస్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. ఆదివారం ఇక్కడ జరిగిన తొలి వన్డేలో భారత్ 8 వికెట్ల తేడాతో ఆసీస్ చేతిలో భారీ ఓటమి ఎదుర్కొంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆసీస్ 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. తొలుత టాస్ గెలిచిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 281/7 స్కోరు చేసింది. ప్రతీకా రావల్(64), స్మృతి మందన(58), హర్లిన్ డియోల్(54) అర్ధసెంచరీలతో రాణించారు. ఓపెనర్లు ప్రతీక, మందన ఇద్దరు మెరుగైన శుభారంభం అందించారు. ఆసీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ బౌండరీలతో ఆకట్టుకున్నారు. వీరిద్దరు కలిసి తొలి వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. మేగన్ స్కట్(2/45) రెండు వికెట్లు తీసింది. 282 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 44.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. లిచ్‌ఫీల్డ్(88), బెత్ మూనీ(77 నాటౌట్), సదర్లాండ్(54 నాటౌట్) అర్ధసెంచరీలతో దుమ్మురేపారు. కెప్టెన్ హిలీ(27) ఒకింత నిరాశపరిచినా ఆ తర్వాత బ్యాటర్లు అలవోకగా పరుగులు సాధించారు. మ్యాచ్‌లో ఆసీస్ బ్యాటర్లు ఇచ్చిన నాలుగు క్యాచ్‌లను నేలపాలు చేసిన టీమ్ఇండియా మూల్యం చెల్లించుకుంది. క్రాంతిగౌడ్, స్నేహ్‌రానా ఒక్కో వికెట్ తీశారు. లిచ్‌ఫీల్డ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ దక్కింది.

# భారత్ రన్నరప్‌తో సరి.. చైనా చేతిలో ఓటమి

**ఆసియా కప్ హాకీ టోర్నీ**

హంగ్జౌ(చైనా): మహిళల ఆసియా కప్ హాకీ టోర్నీని భారత్ రెండో స్థానంతో ముగించింది. ఆదివారం జరిగిన టోర్నీ ఫైనల్లో భారత్ 1-4 తేడాతో ఆతిథ్య చైనా చేతిలో ఓటమిపాలైంది. ఆదిలో ఆధిక్యం దక్కించుకున్న మన అమ్మాయిలు చైనా ఎదురుదాడితో ఓటమి వైపు నిలువాల్సి వచ్చింది. నవనీత్‌కౌర్(1ని) భారత్‌కు ఏకైక గోల్ అందించగా, జిజియా యు(21ని), హాంగ్ లీ(41ని), మిరాంగ్ జు(51ని), జైకి జాంగ్(53ని) చైనా విజయంలో కీలకమయ్యారు. మూడోసారి ఆసియా టైటిల్ దక్కించుకున్న చైనా వచ్చే ఏడాది బెల్జియం-నెదర్లాండ్స్ వేదికగా జరిగే హాకీ ప్రపంచకప్ టోర్నీకి నేరుగా అర్హత సాధించింది. మూడు, నాలుగు స్థానాల కోసం వర్గీకరణ మ్యాచ్‌లో జపాన్ 2-1తో కొరియాపై గెలిచింది. భారత్, చైనా మ్యాచ్ విషయానికొస్తే మ్యాచ్ మొదలైన తొలి నిమిషంలో దక్కిన పెనాల్టీ కార్నర్‌ను నవనీత్‌కౌర్ గోల్‌గా మలువడంతో భారత్ 1-0 ఆధిక్యం దక్కించుకుంది.

మూడు నిమిషాల తేడాతో చైనాకు వరుసగా వచ్చిన పెనాల్టీ కార్నర్ అవకాశాలను భారత్ దీటుగా తిప్పికొట్టింది. స్కోరు సమం చేసేందుకు చైనా స్ట్రైకర్లు భారత్‌పై నిరవధికంగా దాడులు చేసినా లాభం లేకపోయింది. అయితే రెండో క్వార్టర్ మొదట్లో ఎట్టకేలకు సఫలమైన చైనా తొలి గోల్ కొట్టడంతో స్కోరు 1-1తో సమమైంది. ఇక్కణ్నుంచి చైనా తమ దాడులకు మరింత పదునుపెట్టింది. భారత డిఫెన్స్‌ను ఒత్తిడిలోకి నెడుతూ గోల్ చేసే ప్రయత్నం చేసింది. మూడో క్వార్టర్‌లో టీమ్ఇండియా పుంజుకునే ప్రయత్నం చేసినా అది నెరవేరలేదు. ఆఖర్లో రెండు నిమిషాల తేడాతో రెండు గోల్స్ చేసిన చైనా మ్యాచ్‌ను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుంది. మరోవైపు పటిష్టమైన చైనా డిఫెన్స్‌ను ఛేధించలేకపోయిన భారత్ రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

# కరీంనగర్ కమిషనరేట్‌లో జాతీయ లోక్ అదాలత్ విజయవంతం



కరీంనగర్,జనతా న్యూస్ : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగిసింది. ఈ లోక్ అదాలత్‌లో మొత్తం 3130 కేసులు పరిష్కారమయ్యాయని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిష్కారమైన కేసుల్లో పెండింగ్‌లో ఉన్న 568 కేసులతో పాటు, 210 ఈ - పెట్టి కేసులను, 2149 డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఇతర మోటార్ వెహికల్ చట్ట ఉల్లంఘన కేసులను పరిష్కరించారు. అంతేకాకుండా, సైబర్ నేరాలకు సంబంధించిన కేసుల్లో బాధితుల ఖాతాల్లో నిలిపివేసిన రూ. 25,79,883ను 103 కేసుల ద్వారా బాధితులకు కోర్టుల సమక్షంలో తిరిగి ఇప్పించడం జరిగిందని కమిషనర్ వివరించారు. ఈ లోక్ అదాలత్ నిర్వహణలో సహకరించిన గౌరవ న్యాయమూర్తులకు , పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు , న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, ప్రజలకు మరియు కక్షిదారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నిరుపేదలకిచ్చిన హామీ అమలు చేయాలి



**తిమ్మాపూర్, జనతా న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుపేదలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సంగుపట్ల మల్లేశం, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోనెల ఎల్లయ్య డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ లోహానిరు పేద కుటుంబాలకు ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని.. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నిరు పేద కుటుంబాలకు ఇచ్చిన మాట ప్రకారం ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని స్థానిక బీఆర్ ఎస్ పార్టీ నాయకులు , లబ్దిదారులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో మూడు ఎకరాల ప్రభుత్వ స్థలం నిరుపయోగంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కిన్నెర అంజి, గ్రామశాఖ కమిటీ సభ్యులు కళ్ళెం బాలస్వామి, ఇనుకొండ సంపత్, మారం ఓధయ్య, పొలం సంపత్ పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ దారుల మహాధర్నా విజయవంతం చేద్దాం

## వి హెచ్ పి ఎస్ మండల సభ్యులు ముడికే రవి.



జనత న్యూస్ బెజ్జంకి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు పెన్షన్ల పెంపుపై జరిగే పోరాటంలో భాగంగా సోమవారం తహసిల్దార్ కార్యాలయాల ముట్టడిలో భాగంగా బెజ్జంకి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు జరిగే మహాధర్న కార్యక్రమాన్ని మండల పెన్షన్దారులు హాజరై విజయవంతం చేయాలని వికలాంగుల పోరాట సమితి మండల సభ్యులు ముడికే రవి ఆదివారం పత్రిక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పగ్గాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మర్చిపోయిందని, ఆసరా పెన్షన్లు 4000, వికలాంగుల పెన్షన్లు 6000 సాధించుకునే వరకు నిరంతర పోరాటానికి ఎమ్మార్పీఎస్ నాయకత్వంతో కలిసి ప్రభుత్వంపై యుద్ధం చేద్దామని పేర్కొన్నారు.

# అనిర్వచనీయం లైన్స్ క్లబ్ సేవలు

జనత న్యూస్ బెజ్జంకి : మండలంలోని తోటపల్లి గ్రామంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ వారు ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరం విజయవంతం అయిందని తాజా మాజీ సర్పంచ్ బోయిన్పల్లి నర్సింగరావు పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకున్నారని, లైన్స్ క్లబ్ కరీంనగర్ వారు ఈ శిబిరంలో వృద్ధులకు చేతి కర్రలు, మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న వారికి మోకాళ్ళ పట్టీలు, వివిధ వ్యాధిగ్రస్తులకు 50 వేల రూపాయల విలువ చేసే మందులు, పరికరాలు అందించారని లైన్స్ క్లబ్ కరీంనగర్ వారి సేవలు అనిర్వచనీయం అని కొనియాడారు. గ్రామం తరపున లైన్స్ క్లబ్ కరీంనగర్ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# అఖిలభారత యాదవ మహాసభ ఎన్నికలు నిర్వహించాలి



తిమ్మాపూర్, జనతా న్యూస్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని తిమ్మాపూర్ మండల యాదవ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని రామకృష్ణ కాలనీ గ్రామంలో సంఘం మండల అధ్యక్షుడు ఆవుల మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ఆదివారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. జిల్లా కమిటీ కాలపరిమితి ముగిసినందున వెంటనే నూతన కమిటీని ఎన్నుకోవాలని, దానికి అనుగుణంగా కోర్ కమిటీ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం ఉన్న బాడీ సమయం ముగిసినందున వారు యాక్టివ్ గా లేరని, దాంతో గొర్రెల కాపరులు, సంఘ సభ్యుల సమస్యల పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య వస్తే చెప్పుకునేందుకు నాయకుడు లేరన్నారు. జిల్లా కార్యాలయాన్ని పట్టించుకునే వ్యవస్థలేదన్నారు. కోర్ కమిటీ సభ్యులు స్పందించి వెంటనే జిల్లా నూతన కార్యవర్గాన్ని నియమించాలన్నారు. కార్యక్రమంలో మానకొండూరు మండల అధ్యక్షుడు నల్లెంగి కొమురయ్య యాదవ్, నాయకులు వేల్పుల ఓదయ్య, పొలం రాజయ్య, ఆవుల లచ్చయ్య, ఆవుల రాజు, మర్రి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం

## ధర్మదర్శనానికి 2 గంటలు, స్పెషల్ దర్శనానికి అరగంట సమయం

## ఆదివారం ఆలయానికి రూ.35.40 లక్షల ఆదాయం



**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆదివారం భక్తుల కోలాహలం నెలకొంది. భక్తుల సందడి కారణంగా దర్శన, ప్రసాద క్యూలైన్లు, ప్రధానాలయ ప్రాంగణాలు కిటకిలాడా యి. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి, వ్రత మండపంలో సత్యదేవుడికి వ్రత పూజలు నిర్వహించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. రద్దీ కారణంగా స్వామివారి ధర్మ దర్శనానికి రెండు గంటలు, స్పెషల్ దర్శనానికి అరగంట సమయం పట్టింది. ఇక ఆలయంలో నిర్వహించిన నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హెూమంలో భక్తులు పాల్గొని తరించారు. ఇదిలా ఉండగా ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపు సేవలో ముగిశాయి. భక్తులు జరిపించిన నిత్య పూజలు, నిత్య కైంకార్యాల ద్వారా ఆదివారం ఆలయానికి రూ.35,40,126 ఆదాయం వచ్చింది. ప్రసాద విక్రయం ద్వారా రూ.15,40,420, కొండపైకి వాహనాల ప్రవేశంతో రూ.4.84 లక్షలు, వీఐపీ దర్శనాల ద్వారా రూ.5.40 లక్షలు, బ్రేక్ దర్శనాలతో రూ.2,47,800 ఇన్‌కమ్ వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.





# నారసింహుడిని దర్శించుకున్న మంత్రి జూపల్లి



**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదివారం దర్శించుకున్నా రు. గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. మొదట ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తూర్పు రాజగోపురం నుండి త్రితల గోపురం గుండా ఆలయంలోకి ప్రవేశించిన ఆయనకు ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యుల అర్చకత్వం లో అర్చకులు ఆలయ సంప్రదాయ రీతిలో స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం ప్రధానాలయ ముఖ మంటపంలో అర్చకులు ఆయనకు వేదాశీర్వచ నం చేయగా.. ఆలయ డిప్యూటీ ఈవో దోర్బల భాస్కర్ శర్మ లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేసి నారసింహుడి ఫొటోను బహూకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు సుపరిపాలన, సుభిక్షమైన పాలన అందించడానికి ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి మరింత శక్తిని ప్రసాదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. చాలా రోజుల తర్వాత గర్భగుడిలో స్వయంభూ నరసింహస్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్న మంత్రి.. పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.

# కెనడా వాంకోవర్‌లో ఘనంగా లక్ష్మీనారసింహుడి కల్యాణం

**యాదగిరిగుట్ట :** కెనడాలోని వాంకోవర్ నగరంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. లోక కల్యాణం, ప్రపంచశాంతి, సర్వజనులు సుఖసంతోషాలతో ఉండాలనే సంకల్పంతో.. తెలంగాణ కెనడా అసోసియేషన్ ఆహ్వానం మేరకు యాదగిరిగుట్ట దేవస్థానం ఆధ్వర్యంలో కెనడాలోని పలు నగరాల్లో స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి వాంకోవర్ నగరంలో లక్ష్మీనారసింహుల కల్యాణాన్ని నిర్వహించారు. యాదగిరిగుట్ట దేవస్థానం ఏఈవో గజవెల్లి రఘు స్వీయ పర్యవేక్షణలో లక్ష్మీనరసింహస్వామి కల్యాణం నయనానందకరంగా నిర్వహించారు. యాదగిరిగుట్ట టెంపుల్ మాజీ ప్రధానార్చకులు నల్లంతిఘల్ లక్ష్మీనరసింహాచార్యుల అర్చకత్వంలో స్వామిఅమ్మవార్ల కల్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా మొదట ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కల్యాణ మండపంలో స్వామిఅమ్మవార్లను ఎదురెదురుగా అధిష్టింపజేసి కల్యాణోత్సవాన్ని ఆరంభించారు. ముందే నిర్ణయించిన సుముహూర్తాన స్వామివారు అమ్మవారి మెడలో మంగళ్యధారణ చేసే తంతును అర్చకులు నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహెూత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తరించారు.





# సరైన డైరెక్టర్ చేతిలో పడ్డ సాయిపల్లవి



ప్రస్తుతం సౌత్ ఇండియన్ హీరోయిన్లలో బెస్ట్ యాక్టర్ల లిస్టు తీస్తే.. అందులో సాయిపల్లవి పేరు ముందు వరసలో ఉంటుంది. గ్లామర్ విషయంలో చాలామంది హీరోయిన్లతో పోలిస్తే సాయిపల్లవి వెనుకబడి ఉంటుంది. కేవలం పెర్ఫామెన్స్‌తోనే ఆమె భారీగా అభిమాన గణాన్ని సొంతం చేసుకుంది. ఏ పాత్ర చేసినా.. తన మార్కు నటనతో దాన్ని మరో స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుందామె. గత ఏడాది 'అమరన్' సినిమా అంత పెద్ద హిట్ అయిందంటే.. అందులో సాయిపల్లవి నటన ఓ ముఖ్య కారణం అనడంలో సందేహం లేదు. పెర్ఫామెన్స్ విషయంలో సాయిపల్లవి నుంచి వాడుకున్నోళ్లకు వాడుకున్నంత అని చెప్పొచ్చు. ప్రస్తుతం 'రామాయణం' లాంటి మెగా మూవీలో సీత పాత్ర చేస్తుండడంతో తన నటన మరో స్థాయిలో ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఇదే సమయంలో ఈ టాలెంటెడ్ యాక్ట్రెస్ ఒక గొప్ప దర్శకుడితో సినిమా కమిటవ్వడం ఆసక్తి రేకెత్తిస్తోంది. అతనే.. వెట్రిమారన్. 'పొల్లాదవన్'తో మొదలుపెడితే వెట్రిమారన్ ప్రతి సినిమా ఒక క్లాసిక్. ఆయన చిత్రాల్లో హీరోయిన్ల పాత్రలు కూడా చాలా బలంగా, పెర్ఫామెన్స్‌కు మంచి స్కోప్ ఇచ్చేలా సాగుతాయి. చివరగా 'విడుదల-2' చిత్రంతో పలకరించిన వెట్రిమారన్.. తమిళ స్టార్ హీరో శింబుతో ఓ సినిమా చేయ-ంబోతున్నాడు. ధనుష్‌తో తాను తీసిన బ్లాక్ బస్టర్ మూవీ 'వడ చెన్నై' తరహా కథతోనే ఈ సినిమాను తెరకెక్కించనున్నాడు. ఇందులో సాయిపల్లవిని కథానాయికగా ఎంచుకున్నట్లు సమాచారం. వెట్రిమారన్‌తో సాయిపల్లవి ఇంతకుముందే పని చేసింది. నెట్ ఫ్లిక్స్ కోసం చేసిన 'పావ కథైంగల్'లో ఒక ఎపిసోడ్‌లో ఆమె లీడ్ రోల్ చేయగా.. వెట్రిమారన్ డైరెక్ట్ చేశాడు. ఆ ఆంథాలజీ ఫిలింలో ఈ ఎపిసోడే హైలైట్‌గా నిలిచింది. సాయిపల్లవి నటన, వెట్రిమారన్ డైరెక్షన్ హైలైట్‌గా నిలిచాయి. ఇప్పుడు ఈ కాంబినేషన్లో ఫుల్ లెంగ్త్ ఫీచర్ ఫిలిమే రాబోతుండడం వీళ్లిద్దరి అభిమానులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చేదే. మరి సాయిపల్లవి కోసం వెట్రిమారన్ ఎలాంటి పాత్ర డిజైన్ చేశాడో.. అందులో ఆమె ఎలాంటి ఇంపాక్ట్ వేస్తుందో చూడాలి.



# పవన్ 'ఉస్తాద్ భగత్ సింగ్'.. రాశీ ఖన్నా కీలక అప్డేట్

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. అటు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూనే.. ఇటు ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సినిమాలను పూర్తి చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం హరిహర వీరమల్లు సినిమా రిలీజ్ అవ్వగా.. మరికొద్ది రోజుల్లో ఓజీ మూవీ విడుదల అవ్వనుంది. ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ పూర్తయింది. రీసెంట్ గా ఓజీ డబ్బింగ్ ను స్టార్ట్ చేశారు. హైదరాబాద్ లోని ఓ స్టూడియోలో ఆ వర్క్ జరుగుతోంది. అదే సమయంలో ఆయన ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రీకరణను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను టాలీవుడ్ బడా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. సినిమాలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తుండగా.. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. అయితే రీసెంట్ గా పవన్ ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ ను ఈ వారంలోనే ముగించేస్తారని వార్తలు వచ్చాయి. ఇప్పుడు అనుకున్నట్లే పవన్ షూటింగ్ ను కంప్లీట్ చేశారు. ఆ విషయాన్ని అఫీషియల్ గా రాశీ ఖన్నా ఖరారు చేసింది. పవన్ కళ్యాణ్ తో దిగిన సెల్ఫీ షేర్ చేసి రాశీ ఖన్నా.. ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాకు సంబంధించిన పవర్ స్టార్ షూటింగ్ పూర్తి అయిందని తెలిపింది. మూవీలో ఆయనతో కలిసి పనిచేయడం ఒక అద్భుతమని కొనియాడింది. ఇది ఎప్పటికీ ఒక జ్ఞాపకంలా మిగిలిపోతుందంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె పోస్ట్ వైరల్ గా మారింది. అదే సమయంలో పవన్, రాశీ సెల్ఫీ నెట్టింట చక్కర్లు కొడుతోంది. పిక్ బాగుందని నెటిజన్లు, సినీ ప్రియులు, అభిమానులు కంప్లీట్ పెడుతున్నారు. అయితే ఉస్తాద్ లో పవన్ పార్ట్ పూర్తవ్వగా.. ఆయన లేని సన్నివేశాల చిత్రీకరణ ఇంకా బ్యాలెన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలో అది కూడా కంప్లీట్ అవ్వనుందని సమాచారం. ఆ వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ చేసి.. 2026లో సినిమాను రిలీజ్ చేసే ప్లాన్ లో ఉన్నారు మేకర్స్. అయితే బ్లాక్ బస్టర్ హిట్ గబ్బర్ సింగ్ తర్వాత పవన్ కళ్యాణ్ - హరీష్ శంకర్ కాంబినేషన్ లో రూపొందుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. మూవీలో పవన్ మరోసారి పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. మరి ఎలాంటి హిట్ అందుకుంటారో వేచి చూడాలి.



# ఓజీలో స్పెషల్ సాంగ్..

## కన్ఫర్మ్ చేసిన నేహా శెట్టి.. కీలక సన్నివేశాల్లో కూడా!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా రాబోతున్న తాజా మూవీ ఓజీ.. దసరా కానుకగా ఓజీ మూవీ సెప్టెంబర్ 25న థియేటర్లలో విడుదల కాబోతోంది. ఈ సినిమాని చూడడానికి ఇప్పటికే ఎంతోమంది అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇప్పటికే ఓజీ మూవీ నుండి కొన్ని సాంగ్స్ తో పాటు ఎన్నో అప్డేట్లు కూడా ఇస్తున్నారు. అయితే గత కొద్దిరోజుల నుండి మూవీకి హైప్ తగ్గుకుంటూ వస్తోంది. ఇలాంటి నేపథ్యంలోనే సినిమాకి భారీ హైప్ ఇచ్చింది డిజె టిల్లు బ్యూటీ నేహా శెట్టి.. త్వరలోనే ఓజీ మూవీతో మీ ముందుకు రాబోతున్నాను అంటూ నేహా శెట్టి మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో పవన్ కళ్యాణ్ అభిమానులకి కిక్కిస్తున్నాయి. మరి ఇంతకీ ఓజీ మూవీ లో నేహా శెట్టి పోషించబోయే పాత్ర ఏంటి అనేది ఇప్పుడు చూద్దాం. సుజీత్ డైరెక్షన్లో డీవీవీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లో డీవీవీ దానయ్య నిర్మిస్తున్న తాజా మూవీ ఓజీ. ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన హీరోయిన్ గా ప్రియాంక అరుళ్ మోహన్ నటించగా.. ఇమ్రాన్ హష్మీ, శ్రీయా రెడ్డి, ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్ లు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ సినిమా గురించి ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చింది హీరోయిన్ నేహా శెట్టి.ఆమె తాజాగా ఓ జ్యువెల్లరీ షాప్ ఓపెనింగ్ లో మాట్లాడుతూ.. "త్వరలోనే నా కొత్త సినిమాలకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్లు ఇస్తాను.కానీ అన్నింటి కంటే ముందు ఓజీ మూవీతో మీ ముందుకు రాబోతున్నాను. ఓజీ మూవీలో సర్ప్రైజింగ్ రోల్ లో కనిపిస్తాను. పవన్ కళ్యాణ్ తో నాకు మంచి సన్నివేశాలు ఉన్నాయి" అంటూ చెప్పుకొచ్చింది. అయితే గత కొద్ది రోజులుగా నేహా శెట్టి ఓజీ మూవీలో ఐటెం సాంగ్ చేస్తుందనే రూమర్లు వినిపించినప్పటికీ మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేయలేదు. కానీ ఇప్పుడు నేహాశెట్టి స్వయంగా నేను ఓజీ సినిమాలో మిమ్మల్ని సర్ప్రైజ్ చేస్తాను అని చెప్పడంతో నేహా శెట్టి ఈ సినిమాలో ఐటమ్ సాంగ్ చేయబోతున్నట్టు అందరికీ అర్థమైంది. అయితే సర్దార్ గబ్బర్ సింగ్ సినిమా తర్వాత నుండి పవన్ కళ్యాణ్ నటించిన ఏ సినిమాలో కూడా ఐటెం సాంగ్స్ లేవు. కానీ ఓజీ మూవీలో ఐటెం సాంగ్ ఉండబోతున్నట్టు రూమర్స్ వినిపించడంతోపాటు నేహా శెట్టి చెప్పిన మాటలు పవన్ ఫ్యాన్స్ కి మరింత కిక్కిస్తున్నాయి. ఇప్పటికే ఈ సినిమా నుండి విడుదలైన సువ్వి సువ్వి, ఫైర్ స్మార్ట్, హంగ్రీ చీతా బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ఫ్యాన్స్ ని అలరించాయి.



# క్లాసిక్ డాన్సర్‌గా శ్రద్ధా కపూర్

స్టార్ హీరోలకు జోడీగా నటిస్తూ సోలోగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటడం ఆషామాషీ కాదు. హీరోయిన్ గా వచ్చిన గుర్తింపును ఉమెన్ సెంట్రిక్ చిత్రాలతో కొనసాగించడం అన్నది సక్సెస్ మీదనే ఆధారపడి ఉంటుంది. సోలో నాయికగా నటించే క్రమంలో ఎక్కడ తేడాలు జరిగినా? హీరోయిన్ అవకాశాలకే ఎసరొస్తుంది. వైఫల్యం అన్నది ఎలాంటి పరిస్థితులకైనా దారి తీస్తుంది. ఈ రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ ముందు కెళ్లడం అన్నది అందరికీ సాధ్యం కాదు. ఈ విషయంలో శ్రద్ధా కపూర్ మాత్రం పర్ఫెక్ట్ గా ప్లాన్ చేసుకుని ముందుకెళ్తోంది. ఓ వైపు కమర్శియల్ సక్సెస్ లు అందుకుంటూ మరోవైపు లేడీ ఓరియేంటెడ్ చిత్రాలతోనూ బాక్సాఫీస్ ని షేక్ చేయడం ఆమె కే చెల్లింది. -స్త్రీ 2-తో 800 కోట్ల క్లబ్ లో చేరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తదు పరి చిత్రాలు కూడా అంతే ప్రతిష్టాత్మకంగా ప్లాన్ చేసుకుంటోంది. జానపద ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన మహారాష్ట్ర నృత్యకళాకారిణి, గాయని వితాబాయి బావుమంగ్ నారాయణ్ జీవితంలో నటి స్తుందనే ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రాన్ని ఛావా దర్శకుడు లక్ష్మణ్ ఉట్టేకర్ టేకప్ చేయడంతో మరింత ప్రతి ష్టాత్మకంగా మారింది. తాజాగా ఈ పాత్ర కోసం శ్రద్ధా కపూర్ శిక్షణ కూడా మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. క్లాసికల్ డాన్సర్ పాత్ర కోసం అందుకు అవసరమైన శిక్షణ తీసుకుంటుందని తెలిసింది. ఓ ప్రముఖ క్లాసికల్ డాన్సర్ ఆధ్వ ర్యంలో లక్ష్మణ్ ట్రైనింగ్ ఇప్పిస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర సంస్కృతిని జాతీయ స్థాయికి తీసు కెళ్లడానికి చిత్ర బృందం ప్రయత్నిస్తుంది. ఛావాతో గొప్ప దేశ భక్తిని చాటిన దర్శకుడిగా లక్ష్మణ్ పేరు ట్రెండింగ్ లో నిలిచిన సంగతి తెలిసిందే.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com